




# విజయభాను








విశాఖపట్నం, శుక్రవారం 20-12-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 88 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ఘనంగా లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించిన గవర్నర్ విశ్వభూషణ్




విశాఖ సిటీ : విశాఖ సాగర తీరం వేదికగా ఆలిండియా పోలీస్ క్రీడా అసోసియేషన్, ఏపీ పోలీసు శాఖ, విశాఖ నగర పోలీసు కమిషనరేట్లు సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 20వ ఆలిండియా పోలీస్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ 2019 పోటీలు ఘనంగా తరువాయి 2లో..




## 45 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను

# 12 వేల కోట్లతో అభివృద్ధి

- నాడు-నేడుకు కార్పొరేటు సంస్థల తోడ్పాటు
- విద్య, ఆరోగ్య రంగాలపై దృష్టిపెట్టాల్సిందే
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమానికి తోడ్పాటు అందించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చాయి. కనెక్ట్ టు ఆంధ్రా కింద 5 కార్పొరేటు సంస్థలు నాడు-నేడుకు తోడ్పాటు అందించనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గుర్తించిన 2,566 ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. కాగా, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, సదుపాయల కల్పనే ప్రధాన లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని గుర్తుచేశారు. నాడు-నేడు కింద 45వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను.. రూ.



12వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లిషు ల్యాబ్, 9 రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 6వ తరగతి వరకు వచ్చే ఏడాది నుంచి ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెడుతున్నామని.. ఆ తర్వాత ఒక్కో ఏడాది ఒక్కో తరగతి పెంచుకుంటూ పోతామని తెలిపారు. అలాగే అమ్మ ఒడి ద్వారా పిల్లల తల్లులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 33 శాతం తరువాయి 2లో..

### మోదీ ప్రభుత్వం దేశ ఆత్మను అవమానిస్తోంది : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గురువారం ఆయన ఇచ్చిన ఓ ట్వీట్‌లో మోదీ ప్రభుత్వంపై మండిపడ్డారు. భారత దేశ గొంతును నొక్కేయడం ద్వారా భారతీయ ఆత్మను ప్రభుత్వం అవమానించిందని పేర్కొన్నారు. టెలిఫోన్లు, ఇంటర్నెట్, మెట్రో స్టేషన్ల సేవలను నిలిపేసి, శాంతియుత నిరసనలను నిరోధించిందన్నారు.

కళాశాలలు, టెలిఫోన్లు, ఇంటర్నెట్ సేవలను నిలిపేసే అధికారం ఈ ప్రభుత్వానికి లేదన్నారు.


## 2020 నుంచి పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అమలు

### తెలుగు భాషా వికాసానికీ ముఖ్యమంత్రి కృషి
### విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: మనబడి నాడు-నేడు కింద తొలిదశలో 15 వేల స్కూళ్ల అభివృద్ధి చేస్తామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. జూన్ వరకూ అన్ని స్కూళ్లలో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. పారిశ్రామికవేత్తలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేస్తామని వెల్లడించారు. రూ.88కోట్లు ఖర్చు చేసేందుకు వివిధ కంపెనీలు ముందుకొచ్చినట్లు స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నుంచి ఇంగ్లిష్ మీడియం అమల్లోకి వస్తుందని చెప్పారు. తెలుగు భాషా వికాసానికి సీఎం చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

## గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులు రూ.60 వేల కోట్లు..

### ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



తిరుమల: సాధారణంగా ప్రభుత్వాలు మారితే రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు ఉంటాయని.. కానీ టీడీపీ ప్రభుత్వం రూ.60 వేల కోట్లు పెండింగ్ పెట్టిందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. పెండింగ్ బిల్లులను భర్తీ చేయడానికి కాస్త సమయం పడుతుందని వివరించారు. గురువారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఆర్థిక సంఘం భేటీ కానుందని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని కేంద్రాన్ని కోరమని ఆర్థిక సంఘానికి సీఎం సూచిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఐదు సంవత్సరాల కొకసారి రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయానికి ఆర్థిక సంఘం సిఫారసు చేస్తుందని తెలిపారు.

### అన్ని ప్రాంతాలు బాగుండాలనే

## మూడు రాజధానుల ప్రణాళిక

- అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి
- రాజధాని మారిస్తే రైతులు నష్టపోరు
- టీడీపీ నాయకులకే భారీ నష్టం
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు

తాడేపల్లి : మూడు రాజధానుల నిర్ణయంపై జాతీయ స్థాయిలో హర్షం వ్యక్తం చేస్తుంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రమే వ్యతిరేకిస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు మండిపడ్డారు. మూడు రాజధానులు ఏర్పాటుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారని.. అధికార వికేంద్రీకరణతో అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం అంబటి మాట్లాడుతూ.. అమరావతిని సింగపూర్ చేస్తానని చంద్రబాబు చాలాసార్లు చెప్పినా.. దాని అమలు మాత్రం చేయలేక పోయారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ చెప్పిన ప్రతి దాన్ని వ్యతిరేకించడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. తిన డానికి తిండి లేకున్నా చంద్రబాబు పరమాన్నం అడిగేడాడని ఎద్దేవా చేశారు.

**టీడీపీ వాళ్లు ఈ భూములను లాక్కున్నారు**


మూడు రాజధానులు అంటే మూడు నగరాలు



నిర్మించడం కాదనే విషయాన్ని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అర్థం చేసుకోవాలని హితవు పలికారు. రాజధాని అంటే పరిపాలన భవనాలు నిర్మంచుకోవడమని.. శాసనసభ, సచివాలయ నిర్మాణం.. ముఖ్యమైన భవనాలు నిర్మించడమని స్పష్టం చేశారు. రాజధాని పేరుతో చంద్రబాబు వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. తరువాయి 2లో..

## 20 నుంచి 28వ వరకు రాష్ట్రపతి దక్షిణాది పర్యటన

హైదరాబాద్: ఈనెల 20 నుంచి 28వ వరకు రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ దక్షిణాది పర్యటన ఖరారైంది. ఈనెల 22న రాజ్‌భవన్‌లో రెడ్ క్రాస్ సొసైటీ.. తెలంగాణ బ్రాంచ్ మొబైల్ యాప్‌ను రాష్ట్రపతి ప్రారంభించనున్నారు. 23న పుదుచ్చేరిని కోవింద్ సందర్శించనున్నారు. 25న కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరి యల్.. వివేకానంద కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. 27న రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం నిర్వహిస్తారు. 28న మధ్యాహ్నం రాష్ట్రపతి కోవింద్ ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.









# ఏపీకి తగినంత ఆర్థిక సహాయం చేయండి

### ఆర్థిక సంఘం చైర్మన్‌తో సీఎం జగన్ భేటీ



అమరావతి: 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్ నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం భేటీ అయ్యారు. తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక సాయం పెంచాలని సీఎం కోరారు. అదే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించి తగు సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయానికి.. ఆర్థిక సంఘం సిఫారసు చేస్తుందన్న విషయం తెలిసిందే.

రాష్ట్రాన్ని గత సర్కారు ఆర్థికంగా దివాళా ఎలా దివాళా తీయించిందో వివరించడంతో పాటు... ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, అక్షరాస్యత పెంచేందుకు తీసుకుంటున్న చర్యలు, విద్య వైద్య రంగాల్లో తెచ్చిన విప్లవాత్మక మార్పులు, మహిళలు, పిలల్లో పౌష్టికాహార లోపం నివారణకు తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి జగన్ 15వ ఆర్థిక సంఘానికి సమగ్రంగా తరువాయి 2లో..



# అట్టహాసంగా గీతం యువజనోత్సవం " గుసాక్ కార్నివాల్"



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను నూతన అలోచనల వైపు నడిపించడానికి ఏర్పాటైన గీతం యూనివర్సిటీ సైన్స్ యాక్టివిటి సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో సాంకేతిక సాంస్కృతిక యువజనోత్సవం గుసాక్ కార్నివాల్ గురువారం తేది 19-12-2019న అట్టహాసంగా ప్రారంభంమైంది. వందలాది మంది విద్యార్థుల సమక్షంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా ఇంకుబేషన్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నామని తెలిపారు. నూతన ఆవిష్కరణలను స్టార్టప్‌లుగా మార్చడానికి అవసరమైన మార్గదర్శకం చేస్తామన్నారు. దీనికోసం ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు.

గీతం యూనివర్సిటీ సైన్స్ యాక్టివిటి సెంటర్ (గుసాక్) ద్వారా గత ఏడు సంవత్సరాలలో దాదాపు 15 పేటెంట్లు నమోదు అయ్యాయని వాటిలో పలువురు విద్యార్థులు తమ పేటెంట్‌లను స్టార్టప్ కంపెనీలుగా మార్చడం అభినందనీయమన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సి.ధర్మరాజు, ప్రొఫెసర్ వేణుగోపాల్, ప్రొఫెసర్ రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది గుసాక్ కార్నివాల్‌ను జల సంరక్షణ-మన సంరక్షణ అనే నినాధంతో నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ కార్నివాల్‌కు హజరయ్యారు. విద్యార్థులకు జల రక్షణ పై సాంకేతిక పోటీలతో పాటు కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్ ఫొనిక్స్ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో వర్క్ షాప్‌లను నిర్వహించారు. ఈ కార్నివాల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన టెక్ఎక్స్‌పో లో విద్యార్థులు చంద్రమండలంపై ప్రయాణించే మూన్ రోవర్‌తో పాటు పలు సాంకేతిక నమూనాలను ప్రదర్శించారు.

గుసాక్ కార్నివాల్‌లో మొదటి రోజు బాలయోగి కళాప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు సినినటుడు నాగశౌర్య నూతన చిత్రం అశ్వత్థామ లోని పాటలను గుసాక్ వేదిక పై ఆవిష్కరించారు. గుసాక్ నిర్వహణ కమిటి సభ్యులు డి.శ్రీనిస్, సూర్యకిరణ్, సాయిమోహన్, పి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఆంగ్ల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంగ్ల భాషపై లోతైన అధ్యయనాలు జరపాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగం నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జనవరి 24,25 తేదీలలో రీ సెర్చింగ్ ఇంగ్లీష్ స్టడీస్ అంశంపై సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి, ఆచార్య ఏ.ప్రసాద్, ఆచార్య ఆలపాటి రామ నాగ హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ మండల పోటీలకు గీతం చదరంగం జట్టు ఎంపిక



సాగర్‌నగర్ : తమిళనాడులోని గాంధీగ్రామ్ గ్రామిణ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 22 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాలు పురషుల చదరంగం పోటీలలో పాల్గొనే గీతం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు కెప్టెన్‌గా టి.శరణ్ కుమార్ వ్యవహరిస్తారని ఆయన పేర్కొన్నారు. జట్టు సభ్యులు: టి.శరణ్ కుమార్ (కెప్టెన్), ఎల్.హర్ష వర్ధన్ శాయి, కె.సాయి సంకల్ప్, వి.సునీల్ ఠాగోర్, టి.సంతోష్ రెడ్డి, ఎల్.శ్రీచరణ్ జట్టు సభ్యులుగా వ్యవహరిస్తారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి తెలిపారు. జట్టు కోచ్‌గా మరియు మేనేజర్‌గా గీతం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరక్టర్ డాక్టర్ కె.రామకృష్ణా రావు వ్యవహరిస్తారు.

## నర్సీపట్నంలో 21న
# మెగా రక్తదాన శిబిరం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



సమావేశంలో మాట్లాడుతున్న
నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం : ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సందర్భంగా నర్సీపట్నంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. గురువారం పెదబొడ్డేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి ప్రజలు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై రక్తదానం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి 5 లక్షల రూపాయలు సిసి రోడ్లు నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. 22 నుంచి ఈ నెలాఖరు వరకు తాను నర్సీపట్నం నియోజకవర్గం సంబంధించి నాలుగు మండలాలు పర్యటించి సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరానికి ఏ పంచాయతీ నుంచి అయితే అత్యధిక సంఖ్యలో వచ్చి రక్త దానం చేస్తారో ఆ పంచాయతీకి అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గణేష్‌ని రావణాపల్లి రిజర్వాయర్ తాగునీటి సంఘం అధ్యక్షుడు లాలం అప్పారావు ఎమ్మెల్యేని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు, సుర్ల సత్యంనాయుడు, రుత్తల సత్యనారాయణ, మాకిరెడ్డి అప్పారావు, గొలుసు నర్సింహమూర్తి, మళ్ల గణేష్, నాలుగు మండలాలు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు భారీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మతపరమైన పౌరసత్వ బిల్లు మానుకోవాలి




భీమునిపట్నం: రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను దేశలౌకిక విధానం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఈరోజు ఉందని, బిజెపి ప్రభుత్వం మతపరమైన పౌరసత్వ బిల్లు ను తీసుకువచ్చి దేశంలో కలిసి ఉన్న ప్రజలను విడ గొట్టే ప్రయత్నం చేస్తోందని, దేశ లౌకిక విధానాన్ని రాజ్యాంగాన్ని దెబ్బతీస్తున్న నందున లక్ష్మివారం భీమిలి మండల సిపిఎం ఆధ్వర్యంలో తగరపువలస లో నిరసన తెలియజేస్తూ భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో నుద్దేశించి సిపిఎం కార్యదర్శి రవ్వ. నర్సింగ రావు మాట్లాడుతూ బిజెపి విధానాల వల్ల దేశ ఆర్థిక మాంద్యంను ఎదుర్కొంటోదని నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఇంకోపక్క దీని గురించి ఆలోచించకుండా ఈ దేశంలో ఉన్న ప్రజల మధ్య ఎన్.ఆర్.సి. చిచ్చు పెట్టిందని. మతపరమైన సర్వే చేయరాదని దేశలౌకిక విధానం కు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఇటువంటి దుర్మాగాన్ని ప్రజలు తిరస్కరించి దేశ సమైక్యతను కాపాడు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రీసు.నరసింగరావు,కె రాము ఎన్ రాము తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం



అన్నవరం : తూ.గో. జిల్లా అన్నవరం గ్రామంలో ఇటీవల నాలుగు పూరిళ్లు అగ్నికి ఆహుతై సర్వం కోల్పో యిన బాధిత కుటుంబ సభ్యులలో ఏనుగు తేజస్విని అనే అమ్మాయి డిగ్రీ చదువుచున్నాది. ఈ అమ్మాయి యొక్క పుస్త కములు, బట్టలు సర్వం అగ్నికి ఆహుతైనాయి. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లావణ్య, సత్యలక్ష్మి, దివ్యశ్రీ, దేవిలు స్పందించి పాఠశాల ఉపాధ్యా యులు అందరినీ కలిపి రూ.1,700/- మొత్తమును తమ వంతు సహాయముగా గురువారం ప్రధానోపాధ్యా యులు రెడ్డి చేతుల మీదుగా తేజస్వినికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి మాష్టారు, శర్మ మరియు స్థానిక వైసీపీ నేతలు బండారు అర్జునరావు, నౌడు శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### 45 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను రూ. 12 వేల కోట్లతో అభివృద్ధి

నిరక్షరాస్యత ఉందని గుర్తుచేశారు. నిరక్షరాస్యతను

గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. నాడు-నాడు కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా చాలా ఇబ్బందులో ఉందని.. అలాగని దృష్టి పెట్టాల్సిన అంశాలను విస్మరించలేమని అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాలపై ప్రముఖంగా దృష్టిపెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు తలా ఒక చేయి వేయాలని పిలుపునిచ్చారు. నాడు-నేడు కార్యక్రమం గురించి ఇతర సంస్థలకు చెప్పాలని.. తద్వారా అందరూ భాగాస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయా కార్పొరేటు సంస్థలకు సూచించారు. 402 ప్రభుత్వ పాఠశాలల్లో హెటిరో సంస్థ నాడు -నేడు చేపట్టనుంది. వైఎస్సార్ కడపలో చక్రాయపేట, జమ్మలమడుగు, లింగాల, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వేంపల్లి, వేముల మండలాల్లో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఆ సంస్థ రూ. 20 కోట్లకు పైగా ఖర్చుచేయనుంది. 428 ప్రభుత్వ పాఠశాలల్లో వసుధ ఫార్మా నాడు నేడు చేపట్టనుంది. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం, పాలకొల్లు, పాలకోడేరు, పోడూరు, వీరవాసరం మండలాల్లో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఆ సంస్థ దాదాపు రూ. 21 కోట్లు ఖర్చు చేయనుంది.

రెయిన్ కార్బన్ సంస్థ 66 ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనుంది. కర్నూలు జిల్లా ప్యాపిలి మండలంలో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఆ సంస్థ రూ. 1.65 కోట్లు ఖర్చు చేయనుంది. ఆదిలీల ఫౌండేషన్ 281 ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి చేయనుంది. శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి, పాతపట్నం, సారవకోట మండలాల్లో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ఆ సంస్థ రూ. 25 కోట్లు ఖర్చుచేయనుంది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 359 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు లారస్ ల్యాబ్స్ రూ. 18 కోట్లు ఖర్చు చేయనుంది. కంచికచర్ల, వేలేరుపాడు, పెదకూరపాడు, తెనాలి, దుగ్గిరాల, ప్రత్తిపాడు మండలాల్లో పాఠశాలల్లో ఆ సంస్థ నాడు-నేడు చేపట్టనుంది. నాడు- నేడు కార్యక్రమానికి ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి రత్నాకర్.. తన తొలి జీతం విరాళంగా ఇచ్చారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రణాళికా శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్, ప్రణాళిక శాఖ డిప్యూటీ సెక్రటరీ, కనెక్ట్ టు ఆంధ్రా సీఈఓ కోటేశ్వరమ్మ, నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి రత్నాకర్, వసుధ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ ఎం వెంకట రామరాజు, లారస్ ల్యాబ్స్ సీఈఓ చావా సత్యనారాయణ, హెటిరో డ్రగ్స్ ఎండీ వంశీకృష్ణ, రెయిన్ కార్బన్ సీజీఎం ఆదినారాయణ స్వామి, సీఎఫ్ఎం జీఆర్ కుమార్, ఆదిలీల ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ ఎస్ ఆదినారాయణ పాల్గొన్నారు.

### అన్ని ప్రాంతాలు బాగుండాలనే మూడు రాజధానుల ప్రణాళిక

అమరావతి అనేది స్కాం అని, అమరావతిలో బాబు ఆయన బినామీలు పెద్ద ఎత్తున భూములు కొన్నారని ఆరోపించారు. పేదల భూములు భయపెట్టి టీడీపీ నాయకులు లాక్కున్నారని, ఇప్పుడు టీడీపీ నేతల భూ కుంభకోణం బయటకు వస్తుందన్న భయంతోనే చంద్రబాబు భయపడుతున్నారని దుయ్యబట్టారు. అమరావతి ప్రజా రాజధాని అనేది పెద్ద భూ కుంభకోణం. రాజధానిలో నిరసన కార్యక్రమాలు తీరు, బాష చూడండి. వారు కావాలనే నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్లు ఉంది. రైతుల ముసుగులో కొంతమంది సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అలాంటి వారిని చూస్తూ ఉరుకోము. రాజధాని మారిస్తే రైతులు నష్టపోరు. రైతులు ముసుగులో భూములు కొన్న టీడీపీ నాయకులు మాత్రమే నష్టపోతారు. అన్ని ప్రాంతాలు బాగుండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భావిస్తున్నారుని అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

### ఏపీకి తగినంత ఆర్థిక సహాయం చేయండి

వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆవశ్యకతలను ఆర్థిక సంఘం దృష్టికి తీసుకు వెళ్లారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటి ప్రధాని రాజ్యసభలో ఏపీకి ప్రకటించిన ప్రత్యేక హోదా హామీ ఇప్పటికీ నెరవేరలేదని రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ఆర్థిక సంఘం దృష్టికి తీసుకువెళ్లింది.

### ఘనంగా లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

ప్రారంభమయ్యాయి. రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఈ క్రీడా వేడుకలకు హాజరై ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు క్రీడాకారులు హాజరై సింగిల్స్, డబుల్స్, టీమ్ ఛాంపియన్‌షిప్ విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ గౌతమ్ సావంగ్ మరియు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులతోపాటు నగర పోలీసు కమిషనర్ ఆర్కే మీనా మరియు అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కేకే రాజు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వార్డు గణేష్ నగర్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ వేడుకల్లో 14వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి, 13వార్డు అధ్యక్షులు సారిపల్లి గోవింద్, తదితరులు పాల్గొన్నారు

## ఈపిడిసిఎల్ ఆధ్వర్యంలో
## ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ




చోడవరం : ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా చోడవరం పట్టణంలోని ఈ.పి.డి.సీ.ఎల్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కలిగేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈపిడిసిఎల్ అధికారులు డి.ఈ, ఆనంద్, రామ లింగేశ్వరరావు, మల్లినాయుడు, శంకర్‌రావు, వెంకటరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



57వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హాజరైన ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచంద్రన్‌ను సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ మళ్ళ విజయప్రసాద్, కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా భారీ ర్యాలి




విశాఖపట్నం : మతం పేరుతో విద్వేషాలు - పౌరులకు అభద్రత కల్పించే పౌరసత్వ చట్టాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 19న దేశవ్యాపితంగా నిరసన వ్యక్తం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపులో బాగంగా గురువారం సరస్వతి పార్క్ నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ర్యాలి, అనంతరం గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమములో అన్ని వామపక్ష పార్టీలు, ముస్లిం సంఘాలు, ప్రజాసంఘులు పాల్గొన్నాయి. వేలాదిమంది ప్రజలు దారిపొడుగున పెద్దఎత్తున నినాదాలతో బిజెపి ప్రభుత్వ విదానానికి వ్యతిరేకంగా పోల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కా॥ సిహెచ్ నర్సింగరావు మట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుండి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ, క్రిష్టియన్లు మతాలవారు 2014 డిసెంబర్ 31 నాటికి 5 సం॥లు ముందు అక్రమంగా వలస వచ్చినవారికి భారతదేశ పౌరసత్వం ఇవ్వబడుతుంది. ముస్లింలకు మాత్రం ఇవ్వబడదు. ఇలా పచ్చిగా వివక్ష చూపడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాదు.. ప్రజాస్వామ్య పునాదులను పెళ్ళగించడమే. భారత రాజ్యాంగం 5 నుండి 11 వరకు అధికరణాల ప్రకారం భారత పౌరసత్వానికి మత ప్రాతిపదిక లేదు. 14వ అధికరణంలో చట్టం ముందు అందరూ సమానమేనని చెప్పింది. 19వ అధికరణం జాతి, కులము, లింగము, పుట్టిన స్థలాన్ని బట్టి వివక్షను వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగం ఇంత స్పష్టంగా చెప్పినా వివక్షపూరితంగా పౌరసత్వ సవరణ చట్టం చేయడం భారతదేశ విచ్ఛిన్నానికి, విభజనకే తోడ్పడుతుందని అన్నారు.

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కా॥ జెవి సత్యన్నారాయణ మాట్లడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా మత ప్రాతిపదికపై పౌరసత్వాన్ని ఇవ్వాలని పార్లమెంటులో పెట్టిన సవరణ బిల్లు (జూదీ)ను బిజెపి నెగ్గించుకుంది. అత్యధిక పార్టీలు కోరినా సెలెక్టు కమిటీకి పంపకుండా పార్లమెంటరీ సాంప్రదాయాలను కూడా ఉల్లంఘించి చట్టం చేసుకుంది. తెలుగుదేశం, వైసిపి రెండు పార్టీలూ బిల్లుకు మద్ధతిచ్చాయి. మరోవైపు అస్సాంకి వర్తింపచేసిన జాతీయ పౌరసత్వ జాబితా (చీ=జ) దేశమంతా విస్తరిస్తామని అమిత్‌షా ప్రకటించారు. దీని ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరూ తాము భారతీయ పౌరులమేనని డాక్యూమెంట్స్‌తో సహా నిరూపించుకోవాలి. ఇది దేశంలోని 140 కోట్ల మంది ప్రజలను అభద్రతా భావానికి గురిచేసే జాతి వ్యతిరేక చట్టం.ఈ రెండు చట్టాలను యావత్ ప్రజానీకం తిరస్కరించాలని అన్నారు.

సిపిఐ(ఎంఎల్) రాష్ట్రనాయకులు ఎం కోండయ్య మట్లాడుతూ విభజించు - పాలించు అన్న కుటిల నీతితో భారతదేశాన్ని ఏలిన బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాడి స్వాతంత్ర్యం సంపాదించుకున్నాం. పౌరులంతా సమానులేనని రాజ్యాంగం రాసుకున్నాం. ఇప్పుడు దాన్ని ధ్వంసం చేసి దేశాన్ని బలహీనపర్చేందుకు మోడీ అమిత్‌షా ధ్వయం నడుం కట్టింది. త్యాగధనుల స్ఫూర్తితో ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. అల్ మజీద్ కమిటీ పెద్దలు మహమ్మద్ ఆలి మట్లాడుతూ బిజెపి పౌరసత్వ సవరణ చట్టం ద్వారా భారత ప్రజలను మత ప్రాతిపదికన విభజించే దురుద్ధేశంతో చేసిందీ చట్టం అని అన్నారు. సామాజిక సమీకరణలు తనకు అనుకూలంగా చేసుకునే కుట్ర తప్ప బిజెపి చెప్పిన దాంట్లో వాస్తవం లేదని. ఇది దేశ సమగ్రత, సమైక్యతలకు తీవ్ర ప్రమాదంగా పరిణమిస్తుందని. భారతదేశ లౌకిక రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి హిందూమత రాజ్యంగా మార్చడమే బిజెపి అసలు ఉద్దేశం అని అన్నారు ఇంకా మనీర్ భాయ్, మహమ్మద్ యూనస్, చాంద్‌బాష, ఎండి జహన్నార, నజీర్‌బాయ్ లు పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యాక్రమములో వామపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లిమ్ సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కా॥ కె లోకనాథం, సిపిఐ నగర కార్యాదర్శి ఎం పైడిరాజు అద్యక్ష్యత వహించారు.

# జనవరి 8న ఆటో & మోటారు కార్మికుల సమ్మె బంద్‌ను జయప్రదం చేయండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పిలుపు

విశాఖపట్నంః కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2020 జనవరి 8న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను ఆటో & మోటారు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎ.పి.ఆటోడ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ ఎ.ఐ.టి.యు.సి. అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 1998 మోటారు ఏక్ట్ చట్టాన్ని మార్చి 2019 నూతన మోటార్ ఏక్ట్ చట్టాన్ని చేసి వాహనదారులపై పెద్దఎత్తున వేస్తున్న జరిమానాలను వెంటనే రద్దు చేయాలని భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను రద్దు చేయాలని ఆటో & మోటారు కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఒకేవిధముగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనవరి 8న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో & మోటారు కార్మికులు సమ్మె మరియు బంద్‌ను చేపట్టి ప్రభుత్వాలకు కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద రోడ్డు రవాణా రంగాన్ని దివాళా తీయించేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఉన్నాయని మండిపడ్డారు.

మోటారు కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు కార్మికులపై ఆర్థికభారాలు వేసే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించాల్సిన సమయం మోటారు కార్మికులకు ఆసన్నమైందన్నారు. విమానాలకు వాడే లీటర్ పెట్రోల్ రూ.54/-లకు అమ్ముతూ సాధారణ మోటారు సైకిలిస్టుకు రూ.80/-లకు అమ్మడం అన్యాయమన్నారు. మర బోట్లకు డీజిల్ ఆయిల్‌కు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.600 కోట్లు రాయితీలు ఇస్తున్న ఆటోలు, కార్లు, జీపులు, వ్యాన్లు, లారీలకు, బస్సులకు ఎందుకు రాయితీలు కల్పించకూడదో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. పై డిమాండ్ సాధనకు జనవరి 8న జరుగు సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జినోమిక్స్ పై గీతం ఆచార్యుడి గ్రంధం ఆవిష్కరణ



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వి.చైతన్య పరిశోధించి రచించిన గ్రంధం "జినోమ్ అండ్ జినోమిక్స్ ఫ్రమ్ ఆర్కియాటు యుకెరోట్స్" ను గురువారం గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ఆవిష్కరించారు.

భూమిపై జీవ ఆవిర్భావాన్ని జన్యు పరంగా వివరించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంతో మానవ పరిణామ క్రమాన్ని, వివిధ జీవుల పుట్టుకను డాక్టర్ చైతన్య సహేతుకంగా వివరించారు. ప్రముఖ ముద్రణా సంస్థ స్ప్రింగర్ నేచర్ ఈ గ్రంధాన్ని ముద్రించడం విశేషం. గ్రంధ రచయిత డాక్టర్ కె.వి.చైతన్యను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఖాసీం బీబీ అభినందించారు.

# పౌరసత్వ సవరణ చట్టంపై అవగాహనా సదస్సు

విశాఖపట్నంః గురువారం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర అధ్యక్షులు వీ నాగేంద్ర మాట్లాడుతూ భారత్‌కు పొరుగున ఉన్న పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల్లో మతపరమైన హింసకు గురైన హిందువులు, సిక్కులు, క్రిష్టియన్లు, బౌద్ధులు, జైనులు, పార్శీలలో కొందరు మన దేశానికి శరణార్థులుగా వచ్చారు. అలాంటి వారికి భారత పౌరసత్వం కల్పించడం కోసం ఈ చట్టాన్ని రూపొందించారు. 2014 డిసెంబర్ 31లోగా భారత్‌లోకి శరణార్థులుగా వచ్చిన వారికి మాత్రమే ఈ చట్టం ద్వారా భారత పౌరసత్వం లభిస్తుందన్నారు. ఈ చట్టం ద్వారా ఆ శరణార్థులకు, దేశానికీ కలుగు ప్రయోజనం తదితర విషయాలపై అవగాహన కలిపించడానికి డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ విశాఖపట్నంకు విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా పౌరసత్వ సవరణ చట్టం 2019 పై అవగాహన సదస్సు బీచ్ రోడ్ లాసన్స్ బే కాలనీలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. కావున ఈ సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోవాలని కోరారు.

# విద్యాప్రదాతలు శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు

- మండలపరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రారంభం
- ముఖ్య అతిథి పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్



పరవాడ : పరవాడ మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీ వెంకటపతిపాలెం గ్రామంలో శ్రీ సత్య సాయి సేవాసమితి వారి ఆధ్వర్యంలో రూ.33.00 లక్షలతో సమితి సభ్యురాలు యడ్ల గృహాలక్ష్మి ఆర్థిక సహాయంతో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ను నిర్మించారు. ఈపాఠశాలను గురువారము పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరము అదీప్ రాజ్ మాట్లడుతూ శ్రీ సత్యసాయి సేవాసమితి సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఇంచార్జి అజయరాజ్, రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాస రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండలపార్టి అద్యక్షులు సిరపురపు అప్పలనాయుడు,ఎఫ్ సిఐ మెంబెర్ పీ. ఎస్‌రాజు, కూండ్రపు సీతారామయ్య, సత్య సాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చలం, జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు మరియు సమితి సభ్యులు కె ఎస్ నాయుడు, కుండ్రపు యమహా నాయుడు, కుండ్రపు నానాజీ, వై.సి.పీ నాయకులు మరియు ఎం.డి.ఓ కరుణకుమారి, ఎం.ఈ.ఓ సునీత, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌టిఐలో ఆదిత్య విద్యార్థుల ప్రభంజనం



విశాఖ సిటీ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, గోపాలపట్నంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 16 మంది ఎంపికయ్యారు. వీరికి వేతనం సంవత్సరానికి 2,80,000/- ఉంటుంది. ఎంపికైన వారంతా "నాన్ ఇంజనీర్ ట్రైనీ సంపోర్టైగా" రాబోవు 2020 మే నెలలో ఉద్యోగాల్లో ప్రవేశిస్తారు.

ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.మురళీమోహన్ రావు ఉమెన్స్ కేంపస్ ప్రిన్సిపాల్ ఎన్. హెచ్. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు బి. సతీష్, టి.సింహాచలం, కె.శోభ ఏంజెల్, జి. మాధురి విద్యార్థులకు ప్రథమ సంవత్సరం నుండి సి.ఆర్.టి ప్రత్యేక శిక్షణా తరగతులు, ఆంగ్ల మృధు నైపుణ్యాలలో మెళకువలు, హెచ్. ఆర్, టెక్నికల్ తరగతులు నిర్వహించి విద్యార్థులు విజయ తీరాలను చేరేందుకు సహకరించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ శ్రీ ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి, ఆకడమిక్ డైరక్టర్ బి.ఇ.యల్ నాయుడు, ప్రిన్సిపాల్ కె. మురళీమోహన్ రావు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. హెచ్. సతీష్, వైస్ ప్రిన్సిపాల్స్, డి.వి.వి ఫణికుమార్, షాహిద్ ఆలీ విద్యార్థులను ప్రశంశిస్తూ డిగ్రీ స్థాయిలోనే అత్యధిక వేతనంతో ప్రముఖ సంస్థలో ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని విద్యార్థులను కొనియాడారు.

# భారీ స్థాయిలో జగన్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



కంచరపాలెం: ఈనెల 21వ తేదిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షులు బర్కత్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విలేకర్ల సమవేశం నిర్వహించిన ఆయన జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మర్రిపాలెం పంజాబ్ హొటల్ కూడలి జాతీయ రహదారి ఆనుకొని వున్న ఏ.ఎస్.స్టీల్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహిస్తామని అన్నారు . ఈ వేడుకలకు రాజ్య సభ సభ్యుడు విజయసాయి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారని, రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ తో పాటు పార్లమెంట్ సభ్యుడు ఎం.వి.వి. సత్యనారాయణ, వైసీపీ శాసన సభ్యులు, సమన్వయకర్తలు మరియు వైసీపీ రాష్ట్ర నాయకులు అధిక సఖ్యలో పాల్గొనన్నున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో భాగంగా విజయ్‌సాయి రెడ్డి విశాఖలో గల "మద్రసా"లో చదువుతున్న పిల్లలకు బట్టలు పంపిణీ జరుగుతుందని, అలాగే 45 కేజిలు గల భారీ కేక్ కట్టింగ్ జరుగుతుంది అని అన్నారు, ఈ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె. కె.రాజు అధ్యక్షతన వేడుకలు నిర్వహించనున్నామని తెలియజేశారు.కార్యక్రమానికి వైసీపీ నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సఖ్యలో పాల్గొని సభను విజయంతం చేయాలని ఈ సందర్భంగా బర్కత్ అలీ కోరారు.

# భక్తిశ్రద్ధలతో కనకమహాలక్ష్మి అమ్మవారి పూజలు

## భారీ అన్నదానం నిర్వహించిన వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



ఆరిలోవః శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పూజ మహోత్సవంలో భాగంగా గురువారం 1వ వార్డ్ పరిధిలో గల ఆరిలోవలో సెక్టార్ 5లో మహా అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. అమ్మవారి 4వ గురువారం అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇమ్మంది సత్యనారాయణ, శిరీష, రాజు, మందారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# మెప్మా బజారు ఏర్పాటు

నర్సీపట్నం : మెప్మా బజారు ఏర్పాటు చేయ డం వల్ల మహిళలకు ఆర్థికంగా ఎదగ డానికి దోహదపడుతుందని మెప్మా సిటీ మిషన్ మేనే జర్ లలిత పేర్కొన్నారు. గురువారం పెద బొడ్డేపల్లి రైతుబజారులో మెప్మా బజారును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్లాస్టిక్ రహిత వస్తువులను అమ్మడం ద్వారా ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేస్తున్నా మన్నారు.

ఈ బజారులో దాదాపు 40 స్టాల్స్‌ని ఏర్పాటు చేశారు. మహిళలు ఆర్థిఖంగా ఎదగ టానికి మెప్మా సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా

# ప్రకటించడం హర్షణీయం

- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- విశాఖ ఉత్తర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కేకే రాజు




విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంను కార్య నిర్వాహక రాజధానిగా ప్రకటిస్తానన్నందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో వై.యస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఆమోదయోగ్యమైన ప్రణా ళికలు రచించి అమలు చేస్తున్నారని ఈ క్రమంలో విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించా రని ఈ విధముగా చేయుట వలన విశాఖ జిల్లాలో విద్యా, ఉపాధి అవకాశాలు పెరుగుతుందని , ఆర్థికంగా మన జిల్లా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## దేశాధ్యక్షుడైనా..

సైనిక పాలనకు ప్రసిద్ధికెక్కిన పాకిస్థాన్‌లో ఒకప్పటి సైనిక-అధ్యక్షుడు ముషార్రఫ్‌కు న్యాయస్థానం మరణశిక్ష విధించడం అసాధారణం. దేశం విడిచివెళ్లి అనారోగ్యం పేరుతో దుబాయిలో చికిత్స పొందుతున్న ముషార్రఫ్‌ను రప్పించి శిక్షను అమలుజరుపడం అంత సులభం కాదు. కానీ న్యాయస్థానం ముషార్రఫ్ వంటి బలమైన మాజీ సైనిక పాలకుడికి మరణశిక్ష విధించగలగడమే ఒక అనూహ్య పరిణామం. సైనికాధ్యక్షుడికి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినందుకు న్యాయస్థా నం శిక్ష విధించడం పాకిస్థాన్ చరిత్రలో ఇదే మొదటిసారి. అయితే ముషార్రఫ్‌కు శిక్ష విధించిన కేసు ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసినందుకు కాదు. 2007లో రాజ్యాంగాన్ని రద్దుచేసి, అత్యవస ర పరిస్థితి విధించిన ముషార్రఫ్ ప్రధాన న్యాయమూర్తితో సహా న్యాయమూర్తులు అందరినీ జైలు లో బంధించాడు. ఈ కేసులో దేశద్రోహానికి పాల్పడ్డట్టు నిర్ధారించిన న్యాయస్థానం ముషార్రఫ్‌కు మరణశిక్షను విధించింది. ఇటీవలికాలంలో అతి స్వల్ప వ్యవధిలోనే న్యాయస్థానం రెండుసార్లు సైనిక వ్యవస్థకు వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సైన్యాధ్యక్షుడు జనర ల్ ఖమర్ జావేద్ బజ్వాకు మూడేండ్ల పాటు పదవీకాలాన్ని పొడిగించినప్పుడు ఇందుకు వ్యతిరేకంగా న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. న్యాయస్థానం బజ్వా పదవీకాలం పొడిగింపును ప్రశ్నించింది. ఇందుకు నిబంధనలు లేవని ఆక్షేపించింది. పదవీకాలాన్ని ప్రస్తుతానికి ఆరు నెలల కు తగ్గిస్తూ పార్లమెంటు చట్టాన్ని సవరిస్తేనే పొడిగింపు సాధ్యమని స్పష్టంచేసింది. పాకిస్థాన్ న్యాయస్థానం సైన్యాధ్యక్షుడి పదవీ కాలం పొడిగింపును అడ్డుకోవడమే కాదు, ఈ సందర్భంగా సైన్యం అధికారాలపై చేసిన వ్యాఖ్య లు కూడా పుండు మీద కారం చల్లినట్టుగా ఉన్నాయి. పాకిస్థాన్ విచిత్రమైన చారిత్రక నేపథ్యంలో సైన్యాధ్యక్షుడు ఎన్నోవిధాలుగా శక్తిమంతమైన అధికారాలు కలిగి ఉంటాడు. ఇంతటి హద్దులేని, వ్యవస్థకు అతీతమైన అధికారం ఉం డటం ప్రమాదకరం అని హెచ్చరించింది. సైన్యాధ్యక్షుడి పదవీకాలం పొడిగింపు, పునర్నియామ కం మొదలైనవి ఏ చట్టంతో నిమిత్తం లేకుండా ఉండటం ఏమిటని ప్రశ్నించింది. నీవు ఎంత ఉన్నతుడివైనా కావచ్చు, కానీ చట్టం నీకన్నా ఉన్నతమైనది 1616లో ఇంగ్లాండ్ రాజు మొద టి జేమ్స్ కేసులో ప్రధాన న్యాయమూర్తి ఎడ్వర్డ్ కోక్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానం ఉదహరించింది. ఈ విధంగా న్యాయస్థానం తీర్పు, వ్యాఖ్యలు పాకిస్థాన్‌లో అపరిమిత అధికారాలు చెలాయిస్తున్న సైన్యానికి అవమానకరంగా మారాయి. పాకిస్థాన్ ప్రజాస్వామ్యం పరిణతదశకు చేరుకున్నదని కూడా ఈ సందర్భంగా న్యాయస్థానం పేర్కొన్నది. కానీ పాకిస్థాన్ చరిత్రలో అత్యధిక భాగం సైన్యమే పాలించింది. పాకిస్థాన్‌తోపాటు పలు దేశాలలో సైనిక తిరుగుబాట్ల వెనుక అమెరికా హస్తం ఉందనేది స్థిరపడిన అభిప్రాయం. అఫ్ఘానిస్థాన్‌లో కార్యకలాపాలు సాగించడానికి ముషార్రఫ్‌ను ఉపయోగించుకున్నది అమెరికానే. ముషార్రఫ్ 1999లో సైనిక తిరుగుబాటు జరిపి పాకిస్థాన్ ముస్లిం లీగ్ నాయకుడు నవాజ్ షరీఫ్ ప్రధాని నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూలదోశాడు. 2007 కల్లా ప్రజా ఉద్యమాలు పెరిగిపోవడంతో ముషార్రఫ్ ఎన్నికలు జరుపవలసి వచ్చింది. బెనజీర్ భుట్టో హత్య నేపథ్యంలో జరిగిన ఎన్నికలలో పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ విజయం సాధించింది. అయితే ముషారఫ్ గద్దె దిగితే ఆయనకు క్షమాభిక్ష పెట్టేవిధంగా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కుదరడంలో అమెరికా తెరవెనుక మధ్యవర్తిత్వ పాత్ర వహించింది. కానీ 2013 ఎన్నికల్లో నవాజ్ షరీఫ్ అధికారానికి రావడంతో ముషార్రఫ్‌పై విచారణ మొదలైంది. నాటినుంచి ముషార్రఫ్‌పై ఉచ్చు బిగిస్తూనే ఉన్నది కానీ ఆయన విదేశాల్లో పరారీలో ఉన్నాడు. న్యాయస్థానం తాజా తీర్పు పాకిస్థాన్ అధికార వ్యవస్థలోని బలాబలాల్లో మార్పు ను సూచిస్తున్నదా అనేది ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. పాకిస్థాన్‌లో అధికారంలో ఉన్న ప్రధాని ఇమ్రా న్‌ఖాన్ సైన్యం చేతిలో కీలుబొమ్మ. రెండు ప్రధాన రాజకీయపక్షాలు కాకుండా ఇమ్రాన్‌ఖాన్ అధికారంలోకి రావడానికి దేశవ్యాప్తంగా సైన్యం ఇచ్చిన మద్దతే కారణం. ఇమ్రాన్ ప్రభుత్వం ముషార్రఫ్‌పై విచారణ సాగకుండా అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ న్యాయస్థానం దృఢంగా ఉండటంతో విఫలమైంది. ఇప్పుడు ఇమ్రాన్‌ఖాన్ బృందం, సైనికాధికారులు లోలోపల మంతనాలు జరుపుతున్నారు. రాజకీయ వ్యవస్థ సైన్యాన్ని ఎదుర్కోలేని పరిస్థితుల్లో న్యాయవ్యవస్థ ఎదిరించిన సందర్భాలున్నాయి. ముషార్రఫ్ సైనిక పాలకుడిగా ఉన్నప్పుడు న్యాయవ్యవస్థతో ఘర్షణలు జరిగాయి. 2007లో ముషార్రఫ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇఫ్తికర్ మహమ్మద్ చౌదరిని తొలిగించినప్పుడు దేశవ్యాప్త నిరసన వ్యక్తమైంది. ఇప్పుడు కూడా రాజకీయ వ్యవస్థ బలంగా నిలబడితే న్యాయస్థానం నుంచి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. సైన్యానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ ముస్లింలీగ్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఏకమై ప్రజాస్వామ్య ప్రతిష్ఠాపనకు ఉద్యమించాలె.

### జనవరి 8న ఆటో & మోటారు కార్మికుల

# సమ్మె బంద్‌ను జయప్రదం చేయండి

*- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి పిలుపు*

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2020 జనవరి 8న దేశవ్యాప్తంగా జరగనున్న సమ్మెను ఆటో & మోటారు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎ.పి.ఆటోడ్రైవర్స్ & వర్కర్స్ ఫెడరేషన్ ఎ.ఐ.టి.యు.సి. అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో 1998 మోటారు ఏక్ట్ చట్టాన్ని మార్చి 2019 నూతన మోటార్ ఏక్ట్ చట్టాన్ని చేసి వాహనదారులపై పెద్దఎత్తున వేస్తున్న జరిమానాలను వెంటనే రద్దు చేయాలని భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను రద్దు చేయాలని ఆటో & మోటారు కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్‌తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఒకేవిధముగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనవరి 8న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో & మోటారు కార్మికులు సమ్మె మరియు బంద్‌ను చేపట్టి ప్రభుత్వాలకు కళ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద రోడ్డు రవాణా రంగాన్ని దివాళా తీయించేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఉన్నాయని మండిపడ్డారు.

మోటారు కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలు కార్మికులపై ఆర్థికభారాలు వేసే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించాల్సిన సమయం మోటారు కార్మికులకు ఆసన్నమైందన్నారు. విమానాలకు వాడే లీటర్ పెట్రోల్ రూ.54/-లకు అమ్ముతూ సాధారణ మోటారు సైకిలిస్ట్‌కు రూ.80/-లకు అమ్మడం అన్యాయమన్నారు. మర బోట్లకు డీజిల్ ఆయిల్‌కు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.600 కోట్లు రాయితీలు ఇస్తున్న ఆటోలు, కార్లు, జీపులు, వ్యాన్లు, లారీలకు, బస్సులకు ఎందుకు రాయితీలు కల్పించకూడదో చెప్పాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. పై డిమాండ్ సాధనకు జనవరి 8న జరుగు సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జగన్ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు

### మంత్రి అవంతికి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం



విశాఖ సిటీః అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని విశాఖపట్నం చేరుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి గురువారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు సంఘాల కార్మికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం పేరు పరిశీలన ఆలోచన చేయగా ఉత్తరాంధ్ర జిల్లాలు వెనుకబడి ఉన్నాయని , విశాఖపట్న ఆర్థిక రాజధానిగా ప్రకటిస్తే అభివృద్ధి దిశగా ఉత్తరాంధ్ర దూసుకుపోతుందని తెలిపానన్నారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా చేయడంతో ఉత్తరాంధ్ర అంతా అభివృద్ధి సాధిస్తుందన్నారు.

రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా ఏపీని అభివృద్ధి చేయాలన్నదే సీఎం జగన్ అభిమతం అని పేర్కొన్నారు. పక్క రాష్ట్రంలో యువతిపై దాడి జరిగితే.. మన రాష్ట్రంలో దిశ చట్టం ప్రవేశపెట్టారని.. ఈ చట్టం తీసుకువచ్చి మహిళలకు సీఎం వైఎస్ జగన్ అండగా ఉన్నారన్నారు. ప్రజల మధ్య కుల, రాజకీయ విద్వేషాలను సృష్టించడం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడికి అలవాటని మంత్రి అవంతి మండిపడ్డారు.

# భక్తజన సందోహం మధ్య కనకమహాలక్ష్మి తల్లికి పూజలు



వన్‌టౌన్ః బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నిర్వహిస్తున్న మార్గశిరమాసోత్సవములలో నాల్గవ లక్ష్మీవారం అగుటచే ప్రారంభంగా బుదవారం అర్ధరాత్రి గం..12.05 ని..లకు వేద మంత్రముల నడుము, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తేది. 12-12-2019 రాత్రి తెల్లవారితే లక్ష్మీవారం గం.. 12.05 ని..లకు మొదటి పూజలో ఉభయదాతలు మరియు ఆలయ ఉపకమీషనర్ కార్య నిర్వాహణా ధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు మరియు పూజ అనంతరము భక్తులకు అమ్మవారి దర్శనాలు కల్పించుట జరిగినది. ఈ మార్గశిరమాసోత్సవములు సంద ర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా వేలాదిమంది భక్తులకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పరేషన్ వారి సహకారముతో మంచినీరు సరఫరా మరియు దేవస్థానం వారు మజ్జిగ ప్యాకేట్సు, దాత సహాయంతో బిస్కెట్టు ప్యాకెట్లు పంపిణీ చేయుట జరిగినది.

***20,000 మందికి మహాన్నదానం :***

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు సందర్భంగా మహాన్న ధానం 20,000మందికి మెయిన్ రోడ్డు నందు జగన్నాధ స్వామి గుడి వద్ద నుండి సి.బి.ఏం హై స్కూల్ వరకు భక్తులు బారితీరి ఉన్నారు. ఈ యొక్క మహాన్నదాన కార్యక్రమము ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, ఉపకమీషనర్ కార్యనిర్వాహ ణాధికారి వారి ఆద్వర్యంలో వి. రాంబాబు, సహాయ కార్య నిర్వాహణాధికారి వారి పరివేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా విజయవంతంగా నిర్వహించుట జరిగినది. పై అన్నదాన ఏర్పాట్లకు అవసరమగు క్యూలైన్స్ పెండాలో ఇతర ఏర్పాట్లు అన్నియు ఆలయ సాంకేతిక విభాగం అధికారులు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు సి.హెచ్.వి.రమణ, బి. రాంబాబు, సహాయ ఇంజనీర్లు కె.ఎస్.ఎన్. మూర్తి, డి.వి.ఎస్.ఆర్. రాజు వారి ఆద్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా విజయ వంతంగా నిర్వహించుట జరిగినది.

### వార్డులవారీ పర్యటించి

# సమస్యలు పరిష్కరిస్తా

### 32వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖ సిటీ : ఉత్తర నియోజకవర్గంలోని అన్ని వార్డులలో పర్యటించి సమస్యలు గమనించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

గురువారం 32వ వార్డులోని శ్రీనివాస నగర్, అక్కయ్యపాలెం, పాత ఊరు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ పర్యటనలో స్థానిక సమస్యలను గుర్తించి స్వయంగా పరిశీలించారు. పాత ఊరు వద్ద పాడైపోయిన బ్రిడ్జికి మంజూరైన మరమ్మతులు పనులు మరియు 80 ఫీట్ రోడ్డు పోస్ట్ ఆఫీస్ వీధిలో కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలని మరియు శ్రీనివాస్ నగర్ లో దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం వద్ద గల బ్రిడ్జి వెడల్పు చేయు పనులు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ నియోజక వర్గంలో వార్డుల వారీగా పర్యటించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తెలియజేస్తామన్నారు. అలాగే నియోజకవర్గంలోని మురికివాడలు మరియు కొండవాలు ప్రాంతాలలో ఉన్న మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ తదితర నిత్యావసర సమస్యలపై కూడా చర్యలు చేపడాతానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జీ విజయ్ బాబు, వార్డు ప్రెసిడెంట్లు, సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద శిబిరం

మధురవాడః ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ డాక్టర్ లక్ష్మి సౌజన్య ఆధ్వర్యంలో గురువారం 4 వ వార్డ్ పరిధి పీఎంపాలెం, ముస్లిం కాలనీలో ఆయుర్వేద శిబిరము నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగ ఉండాలని ప్రభుత్వం ఆయుష్మాన్ భవ నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు, సుమారు 50మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు, ఈ కార్యక్రమమునకు ఆయుర్వేద డిస్పెన్సరీ ఎఎన్ఎంలు, కాలనీ ప్రెసిడెంట్ రెహమాన్ మరియు అశోక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారు భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### పౌరసత్వ సవరణ చట్టం హిందూమత ఉన్మాదాన్ని రెచ్చగొట్టేలా..

విజయవాడ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రజల మధ్య చిచ్చు పెట్టి.. మతాల మధ్య అంతరం పెంచడానికి చూస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసే పౌరసత్వ సవరణ చట్టం, ఎన్‌ఆర్‌సీలను వ్యతిరేకిస్తూ గురువారం ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. ధర్నాలో రామకృష్ణ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నిరసనలు వ్యక్తం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# జగన్ జన్మదినోత్సవం సందర్భంగా సామాజిక స్పృహ కార్యక్రమాలు నిర్వహించండి

### జన్మదినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను కేకే రాజుకు అందజేసిన బంగార్రాజు



సీతమ్మధారః ఈనెల 21న ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 39వ వార్డులోని వైకాపా నాయకుడు సనపల బంగార్రాజు ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నిర్వహించ తలపెట్టారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కె రాజును హాజరు కావలసిందిగా ఆహ్వానించినట్లు బంగార్రాజు తెలియజేశారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల ఆహ్వాన పత్రికను కే కే రాజుకు సనపల బంగార్రాజు అందజేశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ వార్డులో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సామాజిక స్పృహ ఉన్న కార్యక్రమాలు నిర్వహించాలని బంగారు రాజుని మరియు కార్యకర్తలను ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సూచించారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత. ఉత్తర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నంబాల ఈశ్వరరావు, పప్పల గౌరీశ్వర రావు, పప్పల గోపాల్ , నంబాల రాజేష్ అమ్మి రెడ్డి కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ 87వ జయంతి వేడుకలు

### ద్రోణంరాజు విగ్రహానికి ఘన నివాళి



మధురవాడః ఉత్తరాంధ్ర టైగర్ స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 87వ జయంతి కార్యక్రమం మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి చంద్రంపాలెం కృష్ణానగర్ ద్రోణంరాజు సత్యనారాయణ కళ్యాణ మండపంలో ఐదవ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ద్రోణంరాజు విగ్రహానికి నివాళులు అర్పించి అంతరం వక్తలు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అందులోని ముఖ్యంగా మధురవాడ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశారని, ఈరోజు మధురవాడ ప్రాంతం ఇంత అభివృద్ధి చెందిందంటే ఆయన గతంలో వీ గా మీూగా జిల్లా పరిషత్ ఛైర్మన్ గా, ఉడా చైర్మన్ గా ఈ ప్రాంతం పైపక్కా ప్రణాళికలు తయారు చేయించి మధురవాడ అభివృద్ధికి అప్పుడే అంకురార్పన చేశారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో నాలుగైదు వార్డుల అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, పిల్లా సూరిబాబు, పోతిన హనుమంతరావు, పివిజి అప్పారావు, చెన్న దాసు, గాదె రోశిరెడ్డి, కుడితి రామారావు, జీవా.రెడ్డి, అల్లాడ లింగేశ్వరరావు, పోతిన పైడిరాజు యం.వి.రమణమూర్తి, వాండ్రాసి సన్యాసిరావు, పోతిన ఎల్లాజీ, జి. సంజీవి, పి.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

CHANGE OF NAME
1, SAYED ZAREEN FATHIMA (Old Name) W/o. FAROOQ AHMED, Residing at D.No.44-23-48, MASID STREET, RLY NEW COLONY, VIZAG, changing my name from SAYED ZAREEN FATHIMA (OLD Name) to ZAREEN AHAMED (New Name) W/O FAROOQ AHMED henceforth I am being called as ZAREEN AHAMED (New Name) for all purposes.

WANTED
HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, **P.A.** TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR **DAFFODILS SCHOOL, MADHAVADHARA, VUDA COLONY**.
Mail: daffodilprincipal@gmail.com
Daffodils School for a bright future
CELL: 8096262345

## బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

గొలుగొండ : ఐటిసి కంపెనీ ఆధ్వర్యంలో బర్లీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. గొలుగొండ, కొయ్యూరు మండలాల్లో సుమారు 1200 ఎకరాల్లో పలువురు రైతులు బర్లీ పొగాకు సాగు చేశారు. బుధవారం బాలారం గ్రామంలో కంపెనీ మేనేజర్ దేవుడు నాయుడు ఆధ్వర్యంలో కొనుగోలు ప్రారంభించారు. ఈ కొనుగోళ్లకు సుమారు 300 మంది రైతులు బర్లీ పొగాకు తీసుకువచ్చారు. పొగాకు నాణ్యతను బట్టి కేజీ ధర 91 రూపాయల నుంచి 94 రూపాయల వరకు కంపెనీ కొనుగోలు చేసింది.

## డిప్యూటీ తహశీల్ధార్‌గా పి.విజయకుమారి



పెద్దాపురం : పెద్దాపురం తహసీల్దార్ ఆఫీసులో డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యత చేపట్టిన పి.విజయకుమారి కాకినాడ ఆర్డీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి, ప్రమోషన్ పై డిప్యూటీ తహశీల్ధార్‌గా విధుల్లో జాయిన్ అయ్యారు. పెద్దాపురం తహశీల్ధార్ ఆఫీసులో డిప్యూటీ తహశీల్ధార్ పని చేసిన కృష్ణారావు రంపచోడవరం బదిలీపై వెళ్ళారు.

## ఈనెల 31న 'ఎగ్జిట్-19' కల్చరల్ ఈవెంట్

విశాఖపట్నం : రాబోయే నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆర్కే బీచ్‌రోడ్డులో గల హవా మహల్ వేదికగా ఎగ్జిట్-19 పేరిట సాంస్కృతిక కార్యక్రమాలను ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు వైర్డ్ ఈవెంట్స్-21 సంస్థ నిర్వాహకులు సినీ డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఉదయం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ మెట్రో పాలిటన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, డా.విజయప్రసాద్ మళ్ల, టాలీవుడ్ హీరోయిన్ రేఖా బాజ్ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు రవితేజ, ఎస్.సురేష్, పి.సాయి విశాల్, ఎన్.కార్తీక్, ఎన్.భాస్కర్, టి..భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - పైడా కృష్ణప్రసాద్



**విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలతో కూడిన చిత్రాలు**

విశాఖపట్నం : డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో గల ఆడిటోరియంలో ప్రేమసమాజం కమిటీవారి ఆధ్వర్యంలో ప్రేమసమాజం అనుబంధ పాఠశాలల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ హాజరై జ్యోతి వెలిగింది ప్రేమా పాఠశాలల వార్షికోత్సవాన్ని ప్రారంబించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థీ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యతోపాటు జ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. ప్రేమసమాజం అధ్యక్షులు, ప్రేమ పాఠశాలల కరస్పాండెంట్ కంచర్ల రామబ్రహ్మం మాట్లాడుతూ ప్రేమ పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని సంస్కారవంతులుగా ఎదగాలని అన్నారు. ప్రేమ పాఠశాలల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అతిథుల చేతుల మీదుగా పాఠశాలల విద్యార్థులకు వారి ప్రతిభను గుర్తించి నగదు ప్రోత్సాహకం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమసమాజం ఉపాధ్యక్షులు బుద్ధ శివాజి, ఉపాధ్యక్షులు మట్టపల్లి హనుమంతరావు, గౌరవ కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ప్రేమ ప్రైమరీ పాఠశాల ప్రదానోపాధ్యాయులు పి.కృష్ణారావు, ప్రేమ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కె.రామలక్ష్మి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, సిబ్బంది, ప్రేమసమాజం సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలు పాలిట గొప్పవరము

## స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



పరవాడ : మండలములోని పరవాడ గ్రామానికి చెందిన రొంగలి కారునాయుడు అనారోగ్యనికి గురైన్నారు. దీనిపై స్పందించిన వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు ఈవిషయమై ఇటీవల పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్‌ను సిఎం సహయనిధిని కోరారు. అయన ముఖ్యమంత్రి సహయనిదినుండి పన్నెండులక్షలు రూపాయలను మంజూరు చేశారు. గురువారము రొంగలి కారునాయుడు స్వగ్రహంలో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్, మండల ఇన్‌ఛార్జి అజయ్‌రాజ్, వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు చేతులు మీదుగా ప్రొసిడింగ్ పత్రాన్ని అయనకు అందజేశారు. అనంతరము ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడుతూ పేదప్రజలు పాలిట గొప్పవరమే ముఖ్యమంత్రి సహాయనిధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సిరపురపు అప్పలనాయుడు, మాజీ ఎఫ్‌సిఐ మెంబర్ పైల సన్యాశి రాజు, పైల గోపాలకృష్ణ, పైల హరేష్, బండారు రామారావు, పెదిశెట్టి శేఖర్, గొర్లి గోపి,పల్లా అప్పారావు,బురదరాజు,బొద్దపు చిన్నారావు, కె,సత్యనారాయణ, వెన్నల సన్యాశిరావు, పైల అప్పలనాయుడు, గెడ్డం ఉమ, వెన్నల అప్పారావు, కోన రామారావు, కావలి శ్రీనువాస్, చీపురుపల్లి సన్యాశిరావు, బొండాశ్రీనువాస్, బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం లక్ష్మమ్మతల్లి ఆలయంలో భారీ అన్నదానం



**అన్నదానంలో పాల్గొన్న భక్తులు**

చోడవరం : మార్గశిర మాసోత్సవాలలో భాగంగా చోడవరం పట్టణంలోని లక్ష్మమ్మతల్లి ఆలయంలో గురువారం భారీ అన్నదానం నిర్వహించారు.బహుళ సప్తమి నాల్గవ లక్ష్మివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి, చీర, సారెలు, కానుకలు సమర్పించారు.

అనంతరం అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ కన్వీనర్ నున్న గోపాల రావు, గూనూరు సూర్య నారాయణ, కొమ్మోజు రాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, కలగర్ల మోహన్, కొమ్మోజురాజు, యింటి సత్యారావు, దూది సత్యవతి, కల్లేపల్లి రాజారావు, జ్యోతుల రమేష్, అత్తిలి శంకర్‌రావు తది తరులు సుమారు 6 వేల మంది భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లులు కాలిపోయిన నిరాశ్రయులకు వంటసామగ్రి, దుప్పట్లు పంపిణీ




**ఇల్లులు కాలిపోయి నిరశ్రులయినవారికి మండల సిపిఐ పార్టీ నాయకులు మొసియా తదితర నాయకులు వంటి సామాగ్రి దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం**

అనంతగిరి : మండలం లోని మారు మూల పంచాయతీ రోంపల్లి పంచాయతీ కరకవలస, గ్రామంలో పూరి ఇళ్లులు కాలిపోయిన బాధితులకు అనంతగిరి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 100 కేజీ బియ్యం పప్పు వంట నూనె ఉప్పు వంటి సామాగ్రి కోటపర్తి గంగులు, జాదాడ జోగయ్య కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సిపిఎం మండల కార్యదర్శి కె.మొస్య, మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఇళ్లులు కాలిపోయిన ఇప్పటి వరకూ రెవెన్యూ అధికారులు రాకపోవడం బాధాకరమన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి రాయితీతో పాటు ఇళ్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండలరావు నాగులు పంచాయతీ కార్యదర్శి సుబ్బశేఖర్ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పౌరసత్వ సవరణ బిల్లును ఖండిస్తూ నిరసన ప్రదర్శన




**నిరసన తెలియజేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు**

నర్సీపట్నం : అధికారంలో ఉన్న బిజెపి డిసెంబరు 11న పౌరసత్వ సవరణ బిల్లును తీసుకురావడాన్ని ఖండిస్తూ దేశవ్యాప్త వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలో భాగంగా గురువారం నర్సీపట్నంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మతప్రాతిపదికన పౌరసత్వ గుర్తింపు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్యాన్ని మంటగలపడమేనన్నారు. దీని వలన దేశంలో బిజెపి మత ఘర్షణలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ స్పూర్తిని, లౌకిక భావనను బిజెపి గౌరవించలేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల సంక్షేమాన్ని, రక్షణను తుంగలో తొక్కి ప్రయోజనం లేని సున్నితమైన అంశాలైన జిఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, ఆర్టికల్ 370 రద్దు ఇప్పుడు సిఎబి బిల్లును తీసుకువచ్చిందన్నారు. సిపిఎం నాయకులు డి.సత్తిబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిఎబి, ఎన్ఆర్‌సి చట్టం అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో ఖండిస్తున్నారన్నారు. కేరళా రాష్ట్రంలో ఒక్క బిజెపి తప్ప అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయన్నారు. ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో అన్ని రాజకీయ పక్షాలతో ప్రజాఉద్యమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామునాయుడు, గురుబాబు, సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, సిపిఐ నర్సీపట్నం కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, జోగిరాజు, ఏఐవైఎఫ్ నాయకులు రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.కొండల రావు, సిపిఐ మండల కార్యదర్శులు డి.అజయ్‌బాబు, ఎస్.నాగేశ్వరరావు, పి.తాతబ్బాయి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.దొర బాబు, రాజుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాణిక్యం, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీల ఏర్పాటుకు నోటిఫికేషన్

నాతవరం : మండలంలో నూతనంగా మూడు గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు నాతవరం మండలంలో గన్నవరం పంచాయతీ శివారు గ్రామమైన వెబి.పట్నం, సరుగుడు పంచాయతీలో కొండ మీదనున్న గ్రామాలైన సుందరకోట తొరడ అసనగిరి, కొత్తలంకలు, ముంత మామిడిలద్దు, ఒమిడికలద్దు, కొత్త సిరిపురం, కొత్త దద్దుగుల గ్రామాలు కలిసి పంచా యతీలుగా ఏర్పడనున్నాయన్నారు.

మన్యపురట్ల పంచాయతీ శివారు లింగంపేట, బుచ్చెంపేట, కొత్త రామచంద్రపురం గ్రామాలను మరో పంచాయతీగా ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్ గిరిజాశంకర్ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

నిబంధనల ప్రకారం గ్రామ సభ నిర్వహించి తదుపరి ప్రక్రియ పూర్తి చేయాలని పంచాయత కార్యదర్శులకు ఆదేశించామన్నారు. గ్రామసభలో ప్రజల అభిప్రాయాలను, సమయం ప్రకారం తీర్మానాలు అందజేయాలన్నారు.

# గణితశాస్త్ర పోటీలు

భీమునిపట్నం: గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా భీమిలిలో నాలుగో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్థులకు గణితశాస్త్ర పోటీలు నిర్వహించారు ఈ పరీక్షకు 15 పాఠశాల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం రామానుజన్ గణిత అకాడమీ, భీమిలి కి చెందిన మొకర నారాయణరావు పోటీపరీక్షల ఉచిత శిక్షణ కేంద్రం సంయుక్తంగా ఈ పరీక్షలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 22న బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇందులో వివిధ హై స్కూల్ చెందిన ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. సింహాచలం, దత్తి ఈశ్వరరావు, అదర్స హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపిక

భీమునిపట్నం : భీమిలి కి చెందిన భార్య భర్తలు కందుకూరి లావణ్య నాగేశ్వరరావు లు రాష్టస్థాయి 39వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2019లో సత్తా చాటారు. ఈనెల 14, 15 తేదీల్లో కావలి లో జరిగిన పోటీలలో 50 ఏళ్ల విభాగంలో లావణ్యకు వంద మీటర్ల హర్డిల్స్ లో స్వర్ణపతకం, 800 400 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం గెలుచుకున్నారు. అలాగే నాగేశ్వరరావుకు 65 ఏళ్లు దాటిన విభాగంలో నాగేశ్వరరావుకు 100 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు. వీరిద్దరూ ఫిబ్రవరి నెల 5 నుంచి 7 వరకు జరగబోయే జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు.

## సాంకేతికలో ఆకట్టుకున్న షార్ ప్రదర్శన




మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డ్ పరిధి సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న షార్ ఎగ్జిబిషన్ మూడో రోజు ముగిసింది, ఇస్రో పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ నూరో వ జయంతి వేడుకల సందర్భంగా ఇస్రో శ్రీహరికోట, మరియు సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న షార్ ఎగ్జిబిషన్‌లో గురువారం సుమారు 1600 మంది విద్యార్థులు ప్రజలు పాల్గొని ప్రదర్శనను తిలకిం చారు, సార్ శాస్త్రవేత్త ప్రతినిధులు నిర్వహించిన సైన్స్ వేర్, ఎలక్యూషన్, డ్రాయింగ్, స్కూల్ క్విజ్ వంటి పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మరో రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించనున్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సాంకేతిక ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాంజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో షార్ ప్రతినిధులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయాలనే సంకల్పం గొప్పది



అచ్యుతాపురం : సేవ చేయాలనే సంకల్పం గొప్పదని యుటిఎఫ్ మండల కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు సబ్బారపు నూకరాజు అన్నారు. గురువారం మండలంలో ఆవరాజం పాఠశాలలో పనిచేసి పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయిని మజ్జి రామలక్ష్మి ఆ పాఠశాల విద్యార్థులకు మెగా ఫోన్, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు సుమారు పదివేలు విలువ చేసే సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యకమిటి చైర్పర్సన్ ఈత లక్ష్మి, ఉపాధ్యాయిని వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కోసం గ్రామసభలు

గొలుగొండ : కొత్తమల్లంపేట, చీడిగుమ్మల పంచాయతీ విభజన కోసం గురువారం ఈ రెండు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కొత్తమల్లంపేట పంచాయతీ ప్రత్యేకాధికారి మధుసూధనరావు, చీడిగుమ్మల పంచాయతీ ప్రత్యేకాధికారి ప్రభాకరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కొత్తమల్లంపేట పంచాయతీలో ఇప్పటి వరకు ఉన్న చిన్నయ్యపాలెం, అనంతసాగరం గ్రామాలను విడదీసి చిన్నయ్యపాలెం పంచాయతీ ఏర్పాటుకు ప్రత్యేకాధికారి మధుసూధనరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అలాగే చీడిగుమ్మల పంచాయతీలో కలిసి ఉన్న ఎర్రవరం, పోలవరం, యరకంపేట కలిసి ఉండగా చీడిగుమ్మల నుండి ఎర్రవరం ఒక్కటే పంచాయతీ కేంద్రంగా తీర్మాణం చేసుకోవడం జరిగింది. ఈ పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, నాగేంద్రకుమార్, వైసిపి నాయకులు త్రినాధ సత్యనారాయణ, పోలిరెడ్డి రాజుబాబు, పోతల వెంకునాయుడు, శింగంపల్లి చిన్నయ్యనాయుడు పాల్గొన్నారు.

# గోవాడ షుగర్స్‌లో కొనసాగుతున్న కొత్త కాంట్రాక్టు కార్మికుల నిరసన

చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో గత వారం రోజులుగా కొత్త కాంట్రాక్టు కార్మికుల నిరసన గురువారం కొనసాగింది. ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా విధులలోకి తీసుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 4,5 ఏళ్ళుగా ఫ్యాక్టరీనే నమ్ముకుని ఉన్నామని, క్రషింగ్ సీజన్‌లోను తీసుకోక పోవడంతో మా పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ మేనేజ్ మెంట్, కార్మిక యూనియన్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కల్పించుకుని తమను విధులలోకి తీసుకుని న్యాయం జరిగేఏలా చూడాలని కోరుతున్నారు.


ఏవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కొత్త కాంట్రాక్టు కార్మికులు

## బిజేపీ అధ్యక్షులు కన్నాను కలిసిన కెవిఆర్, బొద్దపు వెంకటరమణ


గాజువాక : బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా.లక్ష్మీ నారాయణన్ను గురువారము గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, మాజీ పరవాడ జడ్పిటిసి బొద్దపు వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గ ముఖ్య సమస్యలయిన కాలుష్యం, గంగవరం మరియు స్టీల్ ప్లాంటు కంపెనీల నుండి వై జంక్షన్, పాత కర్నవానిపాలెం మీదుగా జనావాసాల మధ్య నుండి భారీ వాహనాలు వెళ్ళడం వలన విపరీతమైన దుమ్ము,దూలీ, ట్రాఫిక్ ఇబ్బంది, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, స్టీల్ ప్లాంట్ భూనిర్వాసితులకు ఆర్ కార్డులిచ్చి, ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఎటువంటి సరతులు లేకుండా వెంటనే ఉద్యోగం లేదా, ప్రతి నెల 25,000/- జీవన భ ృతి ఇవ్వాలని, లేని పక్షంలో ఆర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 2 కోట్ల రూపాయలు చెల్లించాలని, దీనిపై సంబందిత కేంద్రమంత్రుల దృష్టి కి తీసుకొనివెళ్ళి, భారీ వాహనాల దారి మళ్ళించి, స్టీల్ ప్లాంట్ భూ నిర్వాసితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు.

# నేడు క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రారంభం




విశాఖపట్నం : అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గృహాలు, అపార్ట్మెంట్స్, విల్లాస్, ఖాళీ స్థలాల అమ్మకం, ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని క్రెడాయ్ విశాఖపట్నం ప్రాపర్టీ ఎక్స్‌పో పేరిట నేడు ఎంవిపి, బీచ్ రోడ్డులో గల గాదిరాజు ప్యాలస్, కన్వెన్షన్ సెంటర్లో 22వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు విశాఖపట్నం క్రెడాయ్ అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. నగరంలో ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో సుమారు గృహ సంబంధిత 400 సంస్థలు పాల్గొంటా రన్నారు. క్రెడాయ్ సంస్థ ద్వారా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం క్రింద సీఎం రిలీఫ్ ఫండ్ కు 10 లక్షలు, కేజీహెచ్, జిల్లా పరిషత్ హై స్కూల్, అక్షర ఫౌండేషన్ తదితర సంస్థలకు ఆర్థిక సహాయాన్ని కూడా అందించామన్నారు. ఈ విలేక రుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు వి.ధర్మేందర్, రామకృష్ణారావు, యన్. శ్రీనివాసరావు, అశోక్ కుమార్, శివానంద్, శ్రీను, గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ద్రోణంరాజు సత్యనారాయణ 87వ జన్మదిన వేడుకలు


చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

గాజువాక: రాజకీయ కురువ ృద్ధుడు,మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత నేత ద్రోణం రాజు సత్యనారాయణ 87వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెడగంట్యాడ వై కా పా కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి గాజువాక వై కా పా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ద్రోణం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్త రాంధ్రలో ఎంతోమందికి రాజ కీయ ఓనమాలు నేర్పి రాజ కీయ నాయకులుగా తీర్చి దిద్దిన మహానేత ద్రోణం రాజు సత్య నారాయణ అని అన్నారు. తిప్పల కుటుం బానికి కూడా రాజకీయ భిక్ష పెట్టిన మహనీ యుడు అని కొనియాడారు. అంతే కాకుండా ఉత్తరాంధ్ర అభి వృద్ధికి, ముఖ్యంగా విశాఖ అభి. వృద్ధికి, విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు, ఉక్కు నిర్వాసితులకు నష్ట పరిహారం అందించడంలో ఆయన చేసిన కృషిని విశాఖ ప్రజలు మర్వలేరని కొనియాడారు. అటువంటి మహానేత ఆశ యాలను ప్రతీ ఒక్కరు నెర వేర్చాలని, ఆయన అడుగు జాడలలో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి గ్రామ, మండల స్థాయిలో కమిటీలు డిసెంబరులోగా పూర్తి

## చోడవరం సమావేశంలో టీడీపీ పరిశీలకులు ఎం.భరత్



చోడవరం: గ్రామ, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేయడం జరుగు తుందని, ప్రతి ఒక్కరు సహ కరించాలని చోడవరం నియోజకవర్గ టీడీపి పరిశీ లకులు ఎం.భరత్ అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యా లయంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజుతో కలసి గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 లోగా గ్రామ కమిటీలు, మరో రెండు రోజులలో మండల కమిటీలు వేయడం పూర్తవుతుందన్నారు. నియోజక వర్గంలో 109 గ్రామాలకు గాను ప్రస్తుతం 51 పంచాయతీలకు గ్రామ కమిటీలు వేయడం జరిగిందన్నారు. అనంతరం బుచ్చియ్యపేట మండలం లోని పలు గ్రామాలను పర్యటించి, చోడవరం మండలంలోని లక్ష్మిపురం, గవరవరం, రాయపురాజుపేట గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పీటీసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, మాజీ ఎం.పి.పి, గూనూరు పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్,దొడ్డి కిశోర్, ముడుసు గోవింద, బొబ్బిలి ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసి కోటేశ్వరరావు, మండల జగన్నాథంచిన్నా, వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ప్రతీ విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలి

**స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప**






పెద్దాపురం : విద్యతో పాటు ప్రతీ విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలని స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. గురువారం స్థానిక లూథరన్ హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేసిన మండల గ్రిగ్ ఆటల పోటీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యా ర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల్లో విద్యార్థులు పాలుపలు పంచు కోవాలని తెలిపారు. ప్రస్తుత పరి స్థితుల్లో తల్లి దండ్రులు తమ పిల్లలను క్రీడారంగంలో పాల్గొన డానికి ఆసక్తి కనబర్చు తున్నారని, క్రీడల్లో ఒక స్థాయికి వచ్చిన తర్వాత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించ డానికి ప్రత్యేక శిక్షణలో చేర్పిస్తు న్నారని అన్నారు. బాలురతో సమానంగా బాలి కలు కూడా క్రీడారంగంలో రాణి స్తున్నారని తెలిపారు. క్రీడల వలన మానసిక ఉల్లాసమే కాకుండా ఉద్యో గాలు పొందడానికి క్రీడా ధ్రువపత్రాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని అన్నారు. ప్రతీ విద్యార్థి క్రికెట్, వాలీ బాల్, టెన్నిస్, కబడ్డీ, తదితర క్రీడల్లో నైపు ణ్యాన్ని సంపాదించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జోసెఫ్, హెచ్ఎమ్ ఫిలిప్‌రాజు, పిడి వర సాధ నం, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈ నెల 21 నుంచి జనవరి 6 వరకు**

# దివీస్ చాలెంజర్ క్రికెట్ టోర్నమెంట్



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడు గ్రామంలో ఉన్న దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు దివీస్ చాలెంజర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 21 నుంచి జనవరి 6 వరకు ఈ పోటీలు జరుగుతాయని డైరెక్టర్ మధుసూదన రావు తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉత్సా హానికి దోహదపడతాయని తద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చవచ్చని చెప్పారు ఈ పోటీలు మూలకుద్దు సమీపంలోని ఎరుసు పేట గ్రామంలో నూతనంగా క్రికెట్ గ్రౌండ్ ను తీర్చిదిద్దు తున్నామని, పరిసర గ్రామాలలోని సుమారు 32 క్రికెట్ టీములు చాలెంజర్ ట్రోఫీ కోసం పోటీ పడుతున్నాయి. దీని కోసం సుమారు 25 లక్షలు వరకు వెచ్చిస్తున్నామని, పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, క్రీడా దుస్తులు అందజేశారు. అలాగే యువత భాగస్వామ్యంతో గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్.రావు,డి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దశలవారి మద్య నిషేధమే ప్రభుత్వ లక్ష్యం

**విమోచనా కమిటీ చైర్మెన్ వి.లక్ష్మణరెడ్డి**




విశాఖపట్నం : దశలవారి మద్య నిషేదమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్య విమోచనా కమిటీ చైర్మెన్ వి.లక్ష్మణరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరములో జిల్లా ఎక్సైజ్ పోలీసు అటవీ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా సంపూర్ణ మధ్యపాన నిషేదాన్ని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. దీనికి ఎక్సైజ్, పోలీసు,రెవెన్యూయంత్రాంగం సంయుక్తంగా పనిచేసే అవసరం ఎంతైనా వుందన్నారు. 5 సం.ల కాలంలో మద్యం షాపుల అమ్మకాలను క్రమ క్రమంగా తగ్గించి పూర్తి నిషేదాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆదాయం గురించి ఆలోచించకుండా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరిని ఈ ఉద్యమంలో భాగస్వాములను చేసి అన్నిగ్రామాలలో మధ్యరహితంగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రామహిళా గ్రూపులకు మధ్య నిషేధ అమలుపై శిక్షణ కార్యక్రమాలని అందించి వారి గ్రామాలలో ప్రచారం చేసే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా కళారూపాల ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్య వంతలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి టోల్ గేట్ దగ్గర బ్రీత్ ఎనలైజర్‌ను పెట్టి వాహనదారులను చెక్ చేయడం ద్వారా వాహన ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చు నన్నారు. అన్ని పాఠశాలలో, కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మధ్య నిషేదం పై వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను పెట్టడం సద్దస్సులను, చర్చా గోష్టులను నిర్వహించడం ద్వారా వారిలో ముందుముందు మంచి అవగాహన అలవాట్లుతో సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేసే సమావేశంలో ఎక్సైజ్ శాఖకు కావలసిన అన్నిరకలా మౌళిక వసతుల కల్పన, ఖాళీ భర్తీ, తదితర సౌకర్యాలను గురించి చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలక్టరు 1 యం.వేణు గోపాల్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ భాస్కరావు, జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.తిరుపతి రావు, డిప్యూటి డి.ఇ.ఒ., పోలీస్, ఫారెస్ట్ శాఖాధికారులు, తది తరులు హాజరైయ్యారు.

## నేడు డయల్ యువర్ జేసీ

శ్రీకాకుళం : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతుల సందేహాలను నివ ృత్తి చేయుటకు జాయింట్ కలెక్టర్ డయల్ యువర్ జె సి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి జి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ జె సి కార్యక్రమం శుక్ర వారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఉంటుం దని ఆయన చెప్పారు. రైతులు తమ సమస్యలను, సందేహాలను 08942 240605, 08942 240606 ఫోన్ నంబర్లకు డయల్ చేయడం ద్వారా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడవచ్చని తెలిపారు.

# నీటిని రక్షిద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం



అచ్యుతాపురం : నీటిని రక్షిద్దాం భవిష్యత్తును కాపాడుకుందామని వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు అన్నారు . గురవారం మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఏషియన్ పెయింట్స్ సహకారంతో డాన్ బాస్కో నవజీవన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి సంరక్షణ , మొక్కల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కుమార్ , రాంబాబు , వాసుపల్లి అప్పలరాజు, పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్న సమారాధనకు సీతారాం సాయం



అనకాపల్లి: కశింకోట మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అన్న సమారాధనకు జై అనకాపల్లి సేన వ్యవస్థాపకుడు కొణతాల సీతారాం తన వంతు సాయం అందించారు. తన అనుయాయుడు ఉత్తాడ రామరాజు చేతుల మీదుగా 50 బియ్యం బస్తాలను ఉత్సవ కమిటీకి అందజేసారు. పెద్ద మొత్తంలో విరాళం అందజేసినందుకు గాను ఉత్సవ కమిటీ సీతారాంకు కృతజ్ఞతలు తెలిపింది. ఈసందర్బంగా రామరాజు మాట్లాడుతూ గత ఏడాది కొణతాల సీతారాం అమ్మవారి ఆలయ సన్నిధిలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ ఏడాది అన్నసమారాధనకు 50 బస్తాలు బియ్యం అందజేసారు. అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

# నేడు ఏపిసెట్ పరీక్ష ఫలితాలు ఆచార్య కె.శ్రీనివాస రావు

విశాఖపట్నం: రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2019 పరీక్ష ఫలితాలను నేడు విడుదల చేయనున్నట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏపిసెట్ వెబ్సైట్లో ఫలితాలను ఉంచుతామన్నారు. విద్యార్థులు వెబ్సైట్ నుంచి పరీక్ష ఫలితాలను పొందవచ్చునన్నారు.

## సచివాలయ వ్యవస్థను బలోపేతానికి చర్యలు చేపట్టాలి: కలెక్టర్ మురళీధర్ రెడ్డి

కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేస్తుందని, వాటి ఫలాలు ప్రజలకు చేరేలా సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయుటకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డి. మురళీధర్ రెడ్డి సంబంధి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం నాడు కాకినాడ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎంపిడిఓలతో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు చేపట్టవలసిన చర్యలపై కలక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా సచివాలయ పోస్టుల భర్తీ ప్రక్రియ చాలా వరకు పూర్తి అయ్యిందని,అలాగే భవనాలు కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు.వచ్చే జనవరి నుండి సచివాలయాలకు అవసరమైన పర్నీచర్ ఏర్పాటు చేయడం జరుగుతందనిఅలాగే ఆర్ఓ ప్లాంట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్లు కవర్ చేసామని ,సిసిడ్రైన్స్ పనులకు నిధులు వచ్చాయనివాటిపనులు చేపట్టాలని సూచించారు. అలాగే ఇళ్ళ స్థలాల పంపిణీకి సంబంధించి భూమి చదును చేసి లే అవుట్ చేసి ,రాళ్ళు పాతి తయారు చేయాలన్నారు.వచ్చే జనవరి 20వ తేదీ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు.మంఊరు చేసిన పనులన్నింటిని చేపట్టి ప్రారంభించాలన్నారు.

# కేంద్ర మంత్రి చేతులమీదుగాఉపాధి హామీ పురస్కారం అందుకున్న

## జిల్లా కలెక్టర్ మరియు డ్వామా పీడీ



శ్రీకాకుళం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లా జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలవడం ద్వారా జిల్లా కలెక్టర్ జె నివాస్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్. కూర్మారావు లు జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేశారు.

గురువారం న్యూఢిల్లీలోని సి సుబ్రహ్మణ్యం ఆడిటోరియంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవం లో కేంద్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి చేతుల మీదగా జిల్లా కలెక్టర్ జె నివాస్ మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్ కూర్మా రావులు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అమర్జీత్ సింహా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.జిల్లానుంచి వెళ్ళిన వారిలో విజిలెన్స్ అధికారి అర్ వెంకట్రామన్ ఉన్నారు. మరింత బాధ్యత పెంచింది: ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం అమలులో జాతీయ పురస్కారం లభించడం మరింత బాధ్యతను పెంచిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు హెచ్ కూర్మారావు అన్నారు. ఇందుకు బాధ్యులైన సిబ్బందికి ఆయన అభినందిస్తూ నే భవిష్యత్తులో ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో గ్రామాల్లో పరుగులు తీసేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. జాబ్ కార్డు ఉన్న వారందరికీ పనులు కల్పించడమే ధ్యేయంగా క్షేత్ర యి సిబ్బందిని సమన్వయం చేసుకుని పనులు చేపడతామని అన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ



విశాఖపట్నం: డాబాగార్డెన్స్ ప్రేమసమాజంలో గల ఆడిటోరియంలో ప్రేమసమాజం కమిటీవారి ఆధ్వర్యంలో ప్రేమసమాజం అనుబంధ పాఠశాలల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ నగర పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ హాజరై జ్యోతి వెలిగించి ప్రేమ పాఠశాలల వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థీ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రేమ సమాజానికి నా సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని తెలిపారు.

గౌరవ అతిథిగా విచ్చేసిన పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ విద్యతోపాటు జ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రేమసమాజం అధ్యక్షులు, ప్రేమ పాఠశాలల కరస్పాండెంట్ కంచర్ల రామబ్రహ్మం మాట్లాడుతూ ప్రేమ పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని సంస్కారవంతులుగా ఎదగాలని అన్నారు. ప్రేమ పాఠశాలల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అతిథుల చేతుల మీదుగా పాఠశాలల విద్యార్థులకు వారి ప్రతిభను గుర్తించి నగదు ప్రోత్సాహకాన్ని మరియు ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేయడం జరిగింది.

# ప్రతి పాఠశాలలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం: అవంతి



ఆనందపురం : ఉన్నతమైన ఆలోచనలతోనే అభివృద్ధి ఆనందపురం, విశాఖపట్టణం: ప్రతి వ్యక్తి చదువుకొని ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఎం.శ్రీనివాస రావు అన్నారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతు జిల్లాలో 15 వేల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అమ్మ ఒడి ద్వారా విద్యా ప్రోత్సాహానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామన్నారు. భీమిలి నియోజకవర్గంలో ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చి దిద్దుతామన్నారు . ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో రాజీవ్ విద్యా మిషన్ పీవో మల్లికార్జున రెడ్డి, డీఈవో బి.లింగేశ్వరరెడ్డి, ఎంఈవో పద్మావతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు బి.మణిశంకర్ నాయుడు, మాజీ ఎంపీపీలు ఏచూరి లక్ష్మీ నారాయణ, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆలోచింపజేస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనలు**

ఆనందపురం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల్లోని నమూనాలు అందర్నీ ఆలోచింపజేస్తున్నాయి. జిల్లా నలుమూలల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చిన 250 నమూనాలను ఇందులో ప్రదర్శించారు.

విద్యార్థులు స్వయంగా తయారు చేసి బృందంగా ఏర్పాటు చేసిన నమూనాల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయసాగులో రైతులకు మెళకువలు, పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలను అరికట్టడంలో ఉపయోగపడే అనేక స్మార్ట్ నమూనాలను ప్రదర్శించారు.

కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా ఐటిడిఏ సమావేశం శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం

కాకినాడ: నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కలెక్టర్ ఇటీవల ఐటిడిఏ సమావేశం నిర్వహించారని వాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి స్సుబహ్మణ్యం అన్నారు.

ఈఅంశంపై హైకోర్టును ఆశ్రయించగా ఆ సమావేశం రద్దు పరచి ,మరలా నిర్వహించాలని కోర్టు ఆదేశించిందని ఆయు తెలిపారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తగినంత వ్యవధి లేకుండా గత సెప్టెంబర్ 20న ఐటిడిఏ సమావేవాన్ని రపంచోడవరంలో నిర్వహించారని , తనకు మూడు రోజుల ముందుగా మాత్రమే సమాచారం ఇచ్చారని ఈసమావేశం చెల్లదని కలెక్టర్‌కు తెలియపరచినా ఏమాత్రం పట్టించుకోరుండారాజ్యాం బద్ధమైన హోదాలో ఉన్న తన పట్ల అగౌరంగా ప్రదర్శించి తన హక్కులకు భంగం కలిగించారని ఈ అంశంపై ప్రిన్సిపల్ కార్యదర్శికి పిర్యాదు చేసినా సరైన రీతిలో స్పందించక పోతే హైకోర్టును ఆశ్రయించానని విచారణ అనంతరం గత సమావేశాన్ని రుద్దు పరస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందన్నారు.

కలక్టర్ ప్రవర్తనపై శాసన మండలి ప్రివిలైజ్డ్ కమిటీలో పిర్యాదు చేసినా , నోటీసు ఇచ్చినా కలక్టర్ ,నుడి ఏవిధమైన సమాచారం లేదన్నారు. ఆ అంశంపై న్యాయపోరాటంచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలలక్ష్మి, వనమాడి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకుడు పిల్లి సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులు మీ తరమేనా ?



అనకాపల్లి: 13 జిల్లాలతో కూడిన ఆంధ్ర ప్రదేశ్ కి మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారని, అది ఆయన తరమేనా అని జై అనకాపల్లి సేన వ్యవస్థాపకుడు కొణతాల సీతారాం ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యే నాటికి 2 లక్షల 50 వేల కోట్ల రూపాయల అప్పు ఉందని సాక్షాత్తు సీఎం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎం బుక్ మీద మరో 50 వేల కోట్ల రూపాయల అప్పు తీసుకున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ చెబుతున్నారన్నారు. మరో వైపు ప్రజల వద్ద ప్రాపకం కోసం జగన్మోహన్ రెడ్డి ఇబ్బడి ముబ్బడిగా పథకాలు ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో వాటికి డబ్బులు ఎక్కడి నుండి వస్తాయని అడిగారు. పథకాల నిర్వహణకే నిధుల కోసం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం మూడు రాజధానులకు నిధులు సమకూర్చగలదా అని ప్రశ్నించారు. మూడు రాజధానుల విషయంలో జగన్ దక్షిణాఫ్రికాను ఆదర్శంగా తీసుకోవడం కాకుండా అలా ఏర్పాటు చేయడం వల్ల వాటి నిర్వహణ కోసం ఆ దేశం ఎంత ఇబ్బంది పడుతోందో తెలుసుకుంటే మంచిదన్నారు.ఆ దేశ మొదటి నల్ల జాతి అధ్యక్షుడు నెల్సన్ మండేలా ఆ ఏర్పాట్లు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి కూడా గుర్తు చేశారు. ఒకే రాజధాని ఏర్పాటుకు గాను ఆ దేశంలో కసరత్తు జరుగుతోందన్నారు. ఇదిలావుండగా మూడు రాజధానులు రావచ్చంటూనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదే నోట అమరావతి నిర్మాణానికి నిధులు లేవనడం దేనికి సంకేతమో చెప్పాలన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్ విశాఖను రాజధానిగా కోరడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే అదే సమయంలో నిధుల కూర్పు, భూసేకరణ వంటి అంశాలపై విశ్లేషణ ఇస్తే ఇంకా సంతోషిస్తామని చెప్పారు. భావితరాలకు అభివృద్ధి ఫలాలు అందించాల్సిన ప్రభుత్వం అప్పుల చిట్టా అప్పుజెప్పేలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఒబ్బిడిగా పాలించగలిగితే ఒక రాజధాని చాలన్నారు. అది ఎక్కడా అనేది ప్రభుత్వం నిర్ణయించుకుని అక్రమాలు లేకుండా కడితే ప్రజాధనం మిగులుతుందన్నారు.

ఇకపోతే సంక్షేమ పథకాల సంఖ్య పెరగడం అభినందనీయమని, కానీ నిధుల కొరత కారణంగా వాటిని అరకొరగా నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. మూడు రాజధానుల ఆలోచన, విరివిగా పెరిగిన సంక్షేమ పథకాలు, వాటికి అవసరమైన నిధులు విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముందస్తు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానుల అంశంపై 1998 లోనే మన రాష్ట్రంలో కమిటీ వేసారని , ఆ కమిటీ ఏం నివేదించింది.. ఎందుకు అప్పటి ప్రభుత్వం వెనకడుగు వేసింది..

అనేది జగన్మోహన్ రెడ్డి పూర్తిగా తెలుసుకున్నాకే మరోసారి మూడు రాజధానుల అంశం తెరమీదకు తేవాలని సీతారాం సూచించారు.


వైజాగ్ : మెలోడి 4K DOLBY ATMOS
వైజాగ్ : శ్రీవెంకటేశ్వర-1 AC DTS
వైజాగ్ : శారద AC DTS
వైజాగ్ : సంగమ్ AC DTS
వైజాగ్ : శ్రీకన్య AC DTS
వైజాగ్ : కామేశ్వరి AC DOLBY ATMOS
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్
మద్దిలపాలెం : CMR ఐనాక్స్
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్
వైజాగ్ : ముక్తాస్ ఎ2
గోపాలపట్నం : నరసింహ AC DTS
గోపాలపట్నం : శంకర AC DTS
గాజువాక : కన్య-1 AC DTS
గాజువాక : శ్రీకన్య-2 AC DTS
మింది (గాజువాక): గ్లోబెక్స్ సినిమాస్-4
శ్రీహరిపురం : SVC లిఖిత AC DTS
షీలానగర్ : STBL2 AC DTS
అచ్యుతాపురం: STBL1 AC DTS
సబ్బవరం : STBL1 AC DTS
మధురవాడ : STBL2 AC DTS
కంచరపాలెం : ఊర్వశి AC DTS
పెదగంట్యాడ : అరుణ AC DTS
పరవాడ : సీతారామయ్య కాంప్లెక్స్ AC DTS
కూర్మన్నపాలెం : అన్నపూర్ణ AC DTS
విజయనగరం : లీలామహల్ AC DTS
విజయనగరం : NCS ఐనాక్స్
విజయనగరం : SVC మల్టీప్లెక్స్
శ్రీకాకుళం : రామలక్ష్మణ AC DTS
శ్రీకాకుళం : సరస్వతి AC DTS
అనకాపల్లి : రామచంద్ర AC DTS
అనకాపల్లి : శిరిడీసాయి AC DTS (1రోజు)
తగరపువలస : రాములమ్మ AC DTS
బొబ్బిలి : TBR 1 AC DTS
పార్వతీపురం : TBR 1 AC DTS
రామభద్రపురం: TBR AC DTS
నర్సీపట్నం : రాజుడీలక్స్ AC DTS
పాయకరావుపేట : SVC శ్రీలక్ష్మి AC DTS
పెందుర్తి : నటరాజ్-2 AC DTS
యలమంచిలి : సీతాచిత్రమందిర్ AC DTS
చీపురుపల్లి : వంశీ AC DTS
రాజాం : SVC అప్సర AC DTS
పాలకొండ : రామకళామందిర్ AC DTS
గజపతినగరం : గంగరాజు AC DTS
కొత్తవలస : రాజా AC DTS
సాలూరు : శ్రీలక్ష్మి AC DTS
చోడవరం : సాయిలక్ష్మి-2 AC DTS
నరసన్నపేట : వెంకటేశ్వర-1 AC DTS
పలాసా : వెంకటేశ్వర AC DTS
ఎస్.కోట : వెంకటేశ్వర AC DTS
టెక్కలి : భవాని AC DTS
సోంపేట : శివ AC DTS
ఆమదాలవలస: శ్రీదేవి AC DTS
ఇచ్ఛాపురం : పూర్ణ AC DTS
కొత్తూరు : ఉమాశంకర AC DTS
రావికమతం : వెంకటేశ్వర AC DTS
రణస్థలం : SVC రామాంజనేయ AC DTS
పొందూరు : KVR సినిమాస్-1 AC DTS
నెల్లిమర్ల : S-3 సినిమాస్ AC DTS
భోగాపురం : గోపాలకృష్ణ AC DTS
జామి : లక్ష్మినరసింహ AC DTS
హీరమండలం : వరలక్ష్మి AC DTS
మాకవరపాలెం: శ్రీకన్య AC DTS
వీరఘట్టాం : BMR AC DTS
బలిజిపేట : రామకృష్ణ AC DTS
పాతపట్నం : ఉమామహల్ AC DTS
కోటబొమ్మాళి : శివకృష్ణ AC DTS
అరకు : జ్యోతి AC DTS
మందస : మహేంద్ర AC DTS
వేములపూడి : వెంకటవేమ AC DTS




రిలీజ్: శ్రీ వెంకటేశ్వర ఫిలింస్, ఫోన్: 0891-2515757

బంగ్లాకు చిక్కిన విశాఖ మత్స్యకారులకు

# యంపీ ఎంవీవీ హామీ



న్యూ ఢిల్లీః దురదృష్టవ శాత్తు బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కి వెళ్ళి అక్కడ కోస్ట్ గార్డ్ లకు చిక్కుకున్న మత్స్యకారులను వీలైనంత త్వరగా విడిపించేలా ప్రయత్నిస్తున్నామని హోం శాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇదే విషయంపై నిరంతరం ఢాకా హై కమిషన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు దురదృష్టవశాత్తు అమృత బోట్ లో బంగ్లాదేశ్ జలాల్లో చేరి అక్టోబర్ రెండో తేదీన అక్కడ కోస్ట్ గార్డ్ లకు చిక్కిన విషయం తెలిసిందే. అప్పుడు మత్స్యకారులకు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వారికి అండగా నిలబడి , విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్‌తో పాటు కిషన్ రెడ్డికి లేఖలు రాశారు. వీలైనంత త్వరగా వారిని స్వస్థలాలకు రప్పించాలని విన్నవించారు. దీనికి స్పందించిన ఆయా మంత్రులు లిఖిత పూర్వకంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకి బదులిచ్చారు. అందులో పలు విషయాలను ప్రస్తావిస్తూ , ఇప్పటికే ఖుల్నా లో అసిస్టెంట్ హై కమిషనర్ హోదాలో , మనదేశపు తరుపోన బెగెర్హాట్ కారాగారం లో ఎనిమిది మత్స్యకారులు , బోట్ యజమానితో సంప్రదింపులు జరిగినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని ఆ లేఖ లో పేర్కొన్నారు.

## అలీ కుటుంబానికి పవన్ సానుభూతి



హైదరాబాద్: ప్రముఖ సినీ నటుడు అలీ కుటుంబానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలీ మాతృమూర్తి జైతున్ బీబీ మృతిపట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ తరఫున పత్రికా ప్రకటన విడుదల చేసిన ఆయన.. జైతున్ బీబీ తుది శ్వాస విడిచారని తెలిసి చాలా బాధపడ్డానని.. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పవన్ అన్నారు. అలీకి తల్లితో ఉన్న అనుబంధం ఎంత బలమైనదో తెలుసునని.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని పేర్కొన్నారు. అలీ తల్లి జైతున్ బీబీ బుధవారం రాత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మెగాస్టార్ చిరంజీవి సహా పలువురు సినీ ప్రముఖులు జైతున్ బీబీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. జైతున్ బీబీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో జరగనున్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా 'ఉత్తరం'లో 21న మెగా రక్తదాన శిబిరం




సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తెలిపారు.

ఈ విషయంపై గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులుతో కె.కె.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ శనివారం ఉదయం 8:00 గం.లకు జరిగే రక్తదాన శిబిరంలో యువకులు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారిపై ఏసీబీ దాడులు



విశాఖ క్రైం: ఆదాయానికి మించి ఆస్తుల కలిగి ఉన్నారనే సమాచారంతో ట్రాన్స్ కో విజలెన్స్ అడిషినల్ ఎస్పీ హరికృష్ణ ఇంటిపై అనిశా అధికారులు దాడులు చేపట్టారు . ఇప్పటి వరకు 2 కోట్ల మేర ఆస్తులను గుర్తించామని శ్రీకాకుళం ఏసీబీ డిఎస్పీ వి.ఎస్. రమణమూర్తి తెలిపారు. ఆరు చోట్ల సోదాలు నిర్వహిస్తున్నామని విశాఖలో పీఎం పాలెం, పరదేశీపాలెంలో హరికృష్ణ గతేడాది ఆస్తులను కొనుగోలు చేసినట్లు గుర్తించామని తెలిపారు . రావులపాలెంలో భార్య పేరిట లాకర్‌ను, తన బ్యాంకు ఖాతాలో 16 లక్షల నగదును గుర్తించామని వివరించారు .

1989లో ఉద్యోగంలో ఎస్ ఏ హోదాలో చేరిన హరికృష్ణ అడిషినల్ ఎస్పీ స్థాయికి ఎదిగారు. హరికృష్ణ స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా పాడూరు .

# వీఎంఆర్డీఏ పెరెస్పెక్టివ్ ప్లాన్‌పై సమీక్ష

*- మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు*



విశాఖపట్నం : వీఎంఆర్డీఏ ద్వారా చేపట్టనున్న దృక్పథ ప్రణాళిక (పెరెస్పెక్టివ్ ప్లాన్) పై ఈ నెల 21వ తేదీన ఉదయం అనుబంధ శాఖల (లైన్ డిపార్ట్‌మెంట్స్) అధికారులతోనూ, మధ్యాహ్నం ప్రజా ప్రతినిధులతోనూ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వీఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపారు. వీఎంఆర్డీఏ కార్యాలయం 3వ అంతస్తులోనున్న సమావేశ మందిరంలో లీ కన్సల్టెంట్ తయారు చేసిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించడం జరుగుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విశాఖ సమగ్రాభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలను, సూచనలను అందజేయాలని కోరారు. వీఎంఆర్డీఏ పరిధిలో శ్రీకాకుళం జిల్లాలో 11 మండలాలు, విజయనగరం జిల్లాలో 16 మండలాలు, విశాఖపట్నం జిల్లాలో 19 మండలాలకు సంబంధించిన 6501.65 చ.కి.మీల విస్తీర్ణంలో 1312 గ్రామాలను కవర్ చేస్తూ ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ ఫర్ 2051 నందు ప్రాంతీయ వృద్ధి వ్యూహాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, విస్తృత జనాభా అంచనా- విస్తరణ, విస్తృత నిర్మాణ ప్రణాళిక, రవాణా వ్యూహాలు, వనరుల పరిరక్షణ, తీర ప్రాంత జోన్ నిబంధనలు, విపత్తుల నిర్వహణ వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికల ద్వారా భవిష్యత్తు అభివృద్ధిని చూపే తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈ సమీక్ష సమావేశానికి అధికారులు , ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

# గవర్నర్ విశ్వభూషన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏయూ వీసీ

### వర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై గవర్నర్‌కు వివరణ



ఆంధ్ర విశ్వకళాపరిషత్: రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్‌ను ప్రభుత్వ అతిధిగృహంలో వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన గవర్నర్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయ అభివృద్ధి కార్యక్రమాలను గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## వుడా పార్కు వేదికగా

# జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలు ప్రారంభించిన గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్










విశాఖ సిటీః 57వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను వుడా పార్కు వేదికగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. గత కొద్ది రోజుల నుండి వుడా పార్కు వీఎంఆర్‌డీఏ రింగ్స్‌లో జరుగుతున్న ఈ పోటీలు క్రీడాభిమానులను అలరిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన ఫిగర్ స్కేటింగ్‌లో నిష్ణాతులైన క్రీడాకారులు వివిధ కేటగిరీలలో తలపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ యండీతోపాటు వీఎంఆర్‌డీఏ చైర్మన్, స్థానిక జిల్లా అధికారులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.






## స్వర్గీయ ద్రోణంరాజుకు ఘన నివాళులు




విశాఖ సిటీః రాజకీయ దిగ్గజం స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ 87వ జయంతిని పురస్కరించుకుని విశాఖ నగరంలోని పలు ప్రాంతాలలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా మంత్రి అవంతి శ్రీనివాస్‌తో పాటు వైకాపా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, వైకాపా ముఖ్య నాయకులు, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు ఆ మహానేతకు సిరిపురం సర్కిల్‌లో వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో పాటు మంత్రి అవంతి మాట్లాడుతూ రాజకీయాలలో అందెవేసిన చేయిగా ఉత్తరాంధ్ర గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎన్నో పదవులను చేపట్టి తెలుగువారి కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన మహానేత ద్రోణంరాజు సత్యనారాయణ అని అన్నారు. ఆ మహానేత శిష్యులు ఎంతోమంది నేడు అనేక ఉన్నత పదవులలో ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు.

### కాంగ్రెస్ పార్టీ కీర్తికిరీటం ద్రోణంరాజు సత్యనారాయణ



డాబాగార్డెన్స్ః జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఆంధ్రప్రదేశ్ తరపున ఢిల్లీలో తన వాడిని, వేడిని వినిపించిన కాంగ్రెస్ పార్టీ కీర్తికిరీటం కీర్తిశేషులు ద్రోణంరాజు సత్యనారాయణ అని విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు తెలియజేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైడి వెంకట సత్యంతో పాటు నగరానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ● Phone : 2564353, Fax : 0891-2569004 ● e-mail: vijayabhanudaily@gmail.com